



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 22, ఆగస్టు, 2025


## ఆగస్టులో గోదావరి

# వరద ప్రవాహం

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) : ఆగస్టు వస్తుందంటేనే భద్రాచలం ప్రాంతవాసులు తీవ్ర భయాందోళన చెందుతారు. ఈ నెలలోనే ఎక్కువసార్లు గోదావరి వరదలు ముంచెత్తగా నదీ తీర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా నష్ట పోయారు. ఇళ్లు నీట మునగడంతో కట్టుబట్టలతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. పంటలు దెబ్బతిని రైతులు కోలుకోలేని దుస్థితిని ఎదుర్కొన్నారు. గత రెండేళ్లుగా జూలైలోనూ వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ ఏడాది జూలై ప్రశాంతంగానే ముగిసింది. జూన్ నెల గోదావరి నీటిమట్టం కొంత పెరిగినా మొదటి ప్రమాద హెచ్చరిక వద్దనే ఆగడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

- ఏటా ఇదే నెలలో గోదావరి వరదలు...
- ముంపు ప్రాంత ప్రజలు,తీర ప్రాంత రైతుల్లో వణుకు...
- ఈ ఏడాది జూలై ప్రశాంతమే..
- ఈ ఏడాది భద్రాచలం వద్ద 51.90 అడుగులు చేరిన నీటిమట్టం..
- కొనసాగుతున్న రెండవ ప్రమాద హెచ్చరిక.
- వరద ప్రభావి త ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తం...
- రహదారుల పైకి వరద నీరు చేరి స్తంభించిన రాకపోకలు ..
- నీటమునిగిన పంటలు...

2లో






- ఎగిసి పడిన మంటలు..
- మంటలు అదుపులోకి తీసుకొచ్చిన అగ్నిమాపక సిబ్బంది..

## భద్రాచలంలో
# భారీ అగ్నిప్రమాదం

భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాచలం పట్టణంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.. స్థానిక పాత కూరగాయల మార్కెట్‌లో ఉన్న గోదామ్ లో భారీ పేలుడు తో మంటలు వ్యాపించాయి. బ్లీచింగ్ బస్తాలు, యాసిడ్స్ బాటిళ్లను ఓ కాంట్రాక్టర్ నిలువ ఉంచారని తెలిసింది.అయితే బ్లీచింగ్ బస్తాలు,యాసిడ్స్ బాటిల్స్ నిల్వ ఉంచిన ఆ గోదామ్‌కు చాలా రోజుల నుండి వెంటి లేషన్ లేకపోవడంతోనే గురువారం ఉదయం సుమారు ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా పేలి పోయిందని స్థానికులు చెప్తున్నారు.

2వ పేజీలో...



## 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో
# విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు

ఖమ్మం బ్యూరో సూర్య : 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

2లో

- సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలి
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి
- తిరుమలాయపాలెం , నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాలల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యం లో సైకిల్ లను అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

# మాకు న్యాయం చేయండి



- మా భూమిలో అక్రమ నిర్మాణాలను ఆపండి
- ఆర్డర్ గడువు ముగిసిన అక్రమ కట్టడాలు ఆపటం లేదు
- ప్రశ్నిస్తే... మాపై దౌర్జన్యాలు, తప్పుడు కేసులు
- విలేకరుల సమావేశంలో.. మద్దాల గోవర్ధన్

3లో

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మాకు న్యాయం చేయండి, మా భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు ఆపండి సార్ అన్న, ఎవరు వినిపించుకొని సామాన్యుడి దుస్థితి ఇది అని మద్దెల గోవర్ధన్ తన గోడును విన్నవించుకున్నాడు. గురువారం బాబు క్యాంపులోని జి ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

## గణేషుడి ఆశీస్సులు
# ప్రతి ఒక్కరికి ఉండాలి



- బిలీఫ్ హాస్పటల్ అధినేత మేడెంపూడి రమాజ్యోతి
- జహీర్ పుర32 డివిజన్ ప్రజల ఘన స్వాగతం





ఖమ్మం బ్యూరో సూర్య : ఖమ్మం నగరంలోని స్థానిక జహీర్ పుర గణేష్ 46 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కర్ర పూజ మహొత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మహిళ పారిశ్రామిక వేత్త బిలీఫ్ హాస్పిటల్ అధినేత మేడెంపూడి రమాజ్యోతి హాజరై వేద పండితుల సమక్షంలో మంత్రవాయిద్యాలతో పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సంవత్సరం గణేష్ ఉత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు.

2వ పేజీలో...

# ఆగస్టులో గోదావరి వరద ప్రవాహం

మొదటి పేజీ తరువాయి

ఆగస్టులోనే అత్యధిక ప్రమాద హెచ్చరికలు కేంద్ర జలవనరుల శాఖ గోదావరి నీటి ప్రవాహాన్ని లెక్కిస్తుంది. ఆ నివేదిక ప్రకారం మొదటి, రెండో ప్రమాద హెచ్చరికలు ఇప్పటివరకు ఆగస్టులోనే అత్యధికంగా సంభవించాయి. గోదావరి ఏజెన్సీ చరిత్రలో ఇప్పటివరకు అత్యధికంగా 75.6 అడుగుల మేర ముంపు వచ్చింది కూడా 1986 ఆగస్టు 16వ తేదీనే. 1990 ఆగస్టు 4వ తేదీన 70.8 అడుగు లుగా నమోదైంది. గోదావరి పరీవాహక ప్రాంతాల తోపాటు ఛత్తీస్గఢ్, ఏపీలో భారీ వర్షాలు ఉంటే గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ ఏడాది అధికారులు ఏర్పాట్లు..స్నానాల ఘట్టాలు,కరకట్ట స్లూయిజ్ల వద్ద భారీ మోటార్లు, జనరేటర్లు, పునరావస శిబిరాలు, బఫర్ స్టాక్ తో అప్రమత్తంగా ఉన్నారు.

**గోదావరి వరదల తర్వాతనే రైతులు సాగు....**

గోదావరి వరదలంటే ముంపు గ్రామాల ప్రజల తోపాటు ఏజెన్సీలోని రైతులు వణికిపోతారు.గతంలో సంభవించిన వరదలలో రైతులు సాగులో పంట నష్టం వాటిల్లింది. గోదావరి వరదల తర్వాతే తీర ప్రాంత రైతులు రెండు సీజన్లలో పంటలు సాగు చేస్తుంటారు. ప్రధానంగా వెంకటాపురం, వాజేడు,దుమ్ముగూడెం మండలాల్లో, పాక్షికంగా పినపాక,మణుగూరు, బూర్గంపాడు మండలాల్లో రైతులు ఊహించని ఉప్పెనలేచింది. భద్రాచలం ఏజెన్సీలో గోదావరి వరదలంటే సాధారణంగా ఆగస్టు, సెప్టెంబర్లో వస్తాయని అందరూ భావిస్తారు. ముందు జూన్, జూలై నెలల్లో వరదలు వచ్చినా పెద్దగా ప్రమాదాలు నమోదు కాలేదు. కానీ 2022 జూలైలో వచ్చిన ఉప్పెన అందరి అంచనాలనూ తలకిందులు చేసింది. జూలై 16, 17 తేదీల్లో వచ్చిన వరద ఏజెన్సీవాసులను అతలాకుతలం చేసింది. 71.3 అడుగులుగా నమోదై రికార్డును అధిగమించింది. 2023, 24 జూలై నెలల్లోనూ 50 అడుగులకు పైగానే వరద ప్రవాహం వచ్చింది. పంటలు సాగు చేస్తారు. వర్షాకాలం సీజన్ ఆగస్టు,సెప్టెంబర్ నెలలు పూర్తయ్యే వరకు పనులను వీరు పూర్తిగా ప్రారంభించారు. ఈ ఏడాది జూలైలో వరదలు లేకపోవడంతో ముందస్తు సాగుకు ఉత్సాహం చూపుతున్నా ఆగస్టులో గోదావరి వరదలు ఏం చేస్తాయోనని భయపడుతున్నారు.

**ఈ ఏడా ది (2025 )జూన్ జూలైలో ఇబ్బంది లేదు....**

భద్రాచలం వద్ద గోదారి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువన ఉన్న మహారాష్ట్ర సతీష్ఘడ్, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడంతో ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచి వరద పోటెత్తింది.దీనికి తోడు ఇక్కడ కూడ వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుసిన భారీ వర్షాలతో చర్ల మండలంలోని తాలు పేరు నుంచి భారీగా వరదనీరు దిగువకు వచ్చి గోదావరిలో కలుస్తుంది. దీని తో బుధవారం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరుకొని రెండవ ప్రమాద హెచ్చరిక దాటి నీటిమట్టం వేగంగా పెరుగుతూ గురువారం ఉదయం 5 గంటలకు 51.90 అడుగులకు చేరుకుంది. అయితే మధ్యాహన్నం కొంత మేరకు నిలకడగా అనిపించిన ప్రస్తుతం 13 లక్షల 66 వేల 298క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది. నీటిమట్టం పెరుగుతూ వస్తున్నా నేపథ్యంలో డేంజర్ లెవెల్ గా ప్రకటించారు. దీనితో భద్రాచలంలో స్నానాల ఘట్టాలు రామాలయ లోతట్టు ప్రాంతాలు, సప్పిడి దిగువ, పలు కాలనీలో వరద నీరు చేరింది.దీంతో ప్రభుత్వ అధికారులు అప్రమత్తయ్యారు. ఎటువంటి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పశువు నష్టం ఆస్తి నష్టం జరగకుండా వరద బాధితులకు పునరవాస కేంద్రాల తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.పోలీసు రెవెన్యూ, ఎన్డిఆర్ ఎఫ్ ఐడిడిఆర్ఎఫ్ బృందాల అప్రమత్తంగా ఉన్నాయి. దీనితో ఐటీడీఏ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.గోదావరి ముప్పు ప్రాంతాలలో కలెక్టర్ ఎస్పీ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే పర్యటించారు. ఏజెన్సీ దుమ్ముగూడెం, పర్ణశాల సీతమ్మ నార బట్టల ప్రాంతం పూర్తిగా జలమయం అవ్వగా ప్రజలు,చర్ల, వెంకటాపురం, మండలాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు వనికి పోతున్నారు.రైతులు వేసిన పంటలు ప్రత్తి, వరి, మిర్చి, మునిగి జలమయం కావడంతో రైతులు భరోసా లేని బ్రతుకులు అంటూ బాధపడుతున్నారు.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ,స్థానిక ఎమ్మెల్యే,గోదావరి ముప్పు ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు ధైర్యం కల్పిస్తూన్నారు.

# 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు









మొదటి పేజీ తరువాయి

మంత్రివర్యులు, గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గడిచిన 19 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గంలో 497 కోట్ల రూపాయలు విద్యా రంగంలో ఇన్ ఫ్రా అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, తిరుమలాయపాలెంలో ఐటిఐ కేంద్రం, హస్టల్, కూసుమంచి జూనియర్ కళాశాల మంజూరు చేసామని, పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. 8వ తరగతి నుంచి డ్రాప్ ఔట్స్ పెరుగుతాయని శాస్త్రీయంగా తెలిసిందని, ప్రయాణ భారం దృష్ట్యా బాలికలు చదువుకు దూరం కావద్దని భావించిన మంత్రి 8వ తరగతి చదివే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని, సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ విద్యార్థుల సంఖ్యను 250 కు పెంచేలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దస్తులు, వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశామని అన్నారు. విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు పంపిణీ పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ వాడటం ద్వారా విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిచెన్ షెడ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. నేలకొండపల్లి మండలానికి చెందిన 25 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేషుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి



మొదటి పేజీ తరువాయి

32 వ డివిజన్ ప్రజల అభిమానాన్ని తాను ఎప్పటికీ మర్చిపోలేనని పార్టీలకతీతంగా వారి కష్ట సుఖాల్లో తానున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల లక్ష్మణ్ , నరేష్ మోహన్ నాయుడు మరియు నరసింహరావు, కిరణ్ కుమార్ , బాచి , హరీష్ , పవన్ హర్షిత్ జహీర్ పుర యువజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో భారీ అగ్నిప్రమాదం



మొదటి పేజీ తరువాయి

దీంతో భారీగా మంటలు ఎగిసి పడ్డా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి హుటా హుటిన చేరుకొని మంటలు అదుపులోకి తీసుకురావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో ఆ గోదామ్ కాంప్లెక్స్ లోనే ప్రక్కన ఓ గదిలో పండ్లు, కూరగాయలు వ్యాపారం చేసుకునే ఆ వ్యక్తికి సంబంధించిన పండ్లు, కూరగాయలు, నాలుగు తోపుడు బండ్లు సైతం కాలిపోయి నష్టం జరగడంతో అ వ్యాపారస్తుడు లబోదిబోమంటున్నారు..

**పాత మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాదానికి కారకులెవరు..?**

**వెంటిలేషన్ సౌక సౌకర్యం లేని గోదామ్ కు ఎవరు అనుమతించారు..?**

అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు? బాధ్యత ఎవరు వహిస్తారు.. గ్రామపంచాయతీ పర్మిషన్ ఇచ్చిందా??.. అయితే జన ఆ వాసాల మధ్య పవర్ ఫుల్ బ్లీచింగ్, ఆసిడ్స్ భాటిళ్లు గోదామ్ లో నిల్వ చేయవచ్చా??.. జరిగినది ప్రమాదమే కానీ, పెను ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగితే ఏంటి??.. బాధ్యత ఎవరు వహిస్తారు?. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండ పోలీస్ లు, గ్రామ పంచాయతీ అధికారు లు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, పలువురు కోరుతున్నారు.

## రామకృష్ణారెడ్డిని పరామర్శించిన తుళ్లూరు బ్రహ్మయ్య



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జాలే రామకృష్ణారెడ్డికి ఇటీవల జరిగినరోడ్డు ప్రమాదంలో కాలుకి గాయమై శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయనను గురువారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించుయినా వారిలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, యువజన నాయకులు పర్వత నరేష్, కొండా బత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, ముసుగు వీరారెడ్డి పాల్గొన్నారు.

## గోదావరి ఉధృతాన్ని పరిశీలించిన డిసిసిబి డైరెక్టర్



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)- గత రెండు రోజుల నుండి గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసారు.మండల పరిధిలో లోతట్టు ప్రాంతాలైనటువంటి బంజర మార్గమధ్యంలో గల కొల్లు, రామచంద్రాపురం కడియాల బుడ్డి వాగు,ప్రాంతాలలో గోదావరి వరద రోడ్డుపైన ప్రవహించడంతో ఆ ప్రాంతాన్నిజిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పరిశీలించారు. గోదావరి వరద సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం తెలియజేస్తారని. లోతట్టు ప్రాంతంలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ కమటం నరేష్, మాజీ ఉపసర్పంచ్, అక్కినేని శ్రీనివాస్, పర్వత నరేష్, స్థానికులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

మొదటి పేజీ తరువాయి



మద్దాల గోవర్ధన్ మాట్లాడుతూ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోగల సర్వే నెంబర్ 17/1,17/2 మరియు 17/3 గల 5 ఎకరాల 19 గుంటల భూమి మా తాత మద్దాల ఆనందం 1964 సంవత్సరము లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని, తాతనంతరం మా నాన్న వారసత్వముగా వచ్చిందని, అప్పటినుంచి అట్టి భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇంతలో ఓ విద్య అధినేత కన్ను మా భూమిపై పడింది. దాన్ని ఎలాగైనా సొంతం చేసుకోవాలని దురుద్దేశంతో మా నాన్న ఒక ఎస్టీ పేరుమీద సార్ బినామీ మాభూమి అమ్మినట్లు దొంగ కాగితాలు సృష్టించి, మా భూమి పైకి వచ్చి చదును చేసి నిర్మాణాలు చేపట్టటకు ప్రయత్నించగా మేము అప్పుడే హైకోర్టులో కేసు ఫైల్ చేసినాము. కేసు నెంబర్ (డబ్ల్యూ. పి. నెంబర్: 47063/2018, డబ్ల్యూ. పి. ఎస్. ఆర్ నెంబర్ 75705/2018) కేసు ఇంకా పూర్తికాకముందే, మరల కొలిశెట్టి వెంకట నరసయ్య మా వద్ద నుండి కొనుగోలు చేసినట్లు దొంగ కాగితాలు సృష్టించి కొలిశెట్టి రమణ వారి కుమారుడు కొలిశెట్టి రమణ 1048 చదరపు గజాలు వీలునామా ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి, ఇలా ఇద్దరు ముగ్గురి ద్వారా చేతులు మారిన అమ్మినట్లు కాగితాలు సృష్టించి తప్పుడు కాగితాలతో భద్రాచలం కోర్టు ద్వారా తాత్కాలిక ఆర్డర్ తీసుకువచ్చి, మాకు ఆర్డర్ వచ్చిందని బుకాయిస్తూ మా భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఆర్డర్ కడుగు ఈనెల 19వ తారీకు తో ముగిసింది. ఆర్డర్లో కూడా ఎక్కడ నిర్మాణాలు చేసుకోవచ్చని లేదు, ఆర్డర్ ముగిసిన ఇంకా అక్రమ నిర్మాణం చేపడుతుంటే, సంబంధిత గ్రామపంచాయతీ ఈవో ను కలవగా, వారు నాకు సంబంధం లేనట్లుగా వ్యవహరించటం బాధ కలిగింది. మా భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే మేము వెళ్లి మా భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని ఆపటానికి ప్రయత్నం చేసాం, అప్పటికే దీని వెనకాల పట్టణంలోని ఒక ప్రముఖ విద్య అధినేత, రాజకీయ, అండదండలతో పోలీస్ వారితో కుమ్మక్కై మా మీద క్రిమినల్ కేసులు పెట్టారని, మరల మీరు ఆ స్థలంలోకి మరోసారి వెళితే మీ మీద బైండ్ ఓవర్ కేసు నమోదు చేయించి 6 నెలలు నాన్ బేలబుల్ వారెంట్ ఇష్యూ చేయించి మిమ్మల్ని జైలుకు పంపిస్తామని బెదిరించి దౌర్జన్యంగా మా భూమిలో ఇంటి నిర్మాణాలు చెదుపడుతున్నారు. ఇదెక్కడి న్యాయం మా భూమిలో నిర్మాణం చేపడుతున్న వారి మీద కేసులు పెట్టకుండా మాపై కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఇట్టి భూమి వివాదం హైకోర్టులో ఉన్నందున కోర్టు నిర్ణయానికి కట్టుబడి జడ్జిమెంట్ వచ్చేవరకు ఎవరు అట్టి స్థలంలో నిర్మాణం చేపట్టరాదని పత్రిక ముఖంగా వేడుకుంటామన్నారు.

## సమాజంలో ఒక జర్నలిస్టుగా పనిచేయడం ఎంతో అదృష్టం

**సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ**



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) - ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న పత్రికా రంగంలో జర్నలిస్టుగా పనిచేయడం ఎంతో అదృష్టమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్వి సూర్యనారాయణ అన్నారు. 1983 ఆగష్టులో ఇల్లందులో అడుగుపెట్టి వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేసిన సూర్యనారాయణ 42 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు గురువారం 42 వసంతాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడుతూ పాత్రికేయ రంగ విశిష్టతను వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయడానికి, సమాజానికి విశేషంగా సేవలందించడానికి ఎంతో బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి గొప్ప అవకాశాన్నిస్తుందని ఆయన అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే జర్నలిస్టుగా పనిచేసే అవకాశం తనకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేసారు. జీవితంలో ఒక ఉత్తమ జర్నలిస్టా రాణించాలనే తన ఆశయం దైవానుగ్రహంవల్ల ఇల్లందులోనే నెరవేరిందని, తన పాత్రికేయ ప్రస్థానంలో ఇల్లందు ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్లోనే తన పాత్రికేయ వృత్తి ప్రారంభమైనదని, ఈ రెండు దినపత్రికలు తనను ఒక మంచి జర్నలిస్టా తీర్చిదిద్దాయని, ఈ విషయం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వృత్తిలో ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, వృత్తిలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ, అంకితభావంతో విధులను నిర్వర్తించి ప్రజల ఆదరణ పొందటం ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం సమాజంలో జర్నలిస్టులు చాలా తక్కువమంది వుండేవారని, జర్నలిస్టులపట్ల ప్రజలకు ప్రత్యేక గౌరవం వుండేదని, అప్పట్లో జర్నలిస్టునని చెప్పుకోవడం గర్వకారణంగా వుండేదని అన్నారు. గతంలో జర్నలిస్టుగా పనిచేయాలనే ఆసక్తి చాలామందికి వుండేదని, కానీ సమకాలీన సామాజిక పరిస్థితులపట్ల చక్కటి అవగాహన, భాషాపరిజ్ఞానం, వృత్తిపట్ల అంకితభావం కలవారు మాత్రమే అప్పట్లో జర్నలిస్టులుగా ఎంపికయ్యేవారని ఆయన స్పష్టం చేసారు. నేడు పత్రికా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం విశేషంగా అభివృద్ధి చెందిందని, ఎటువంటి వ్యయప్రయాసలు లేకుండా జర్నలిస్టులు వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుంటారన్నారు. కాలానుగుణంగా దినదినాభివృద్ధి చెందుతున్న పత్రికా రంగంలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ అంకితభావంతో విధులను నిర్వర్తించి వృత్తి గౌరవాన్ని పెంచవలసిన బాధ్యత జర్నలిస్టులపై వుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైనదని, వార్తల రూపంలో వాస్తవాలను ప్రజలకు అందజేస్తున్న జర్నలిస్టులు అభినందనీయులని ప్రశంసించారు. ఆదర్శవంతమైన ఆశయాలతో తమ విశేష ప్రతిభా పాటవాలతో పాత్రికేయ రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలుచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. పాత్రికేయ రంగం విశేషంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో పనిచేసిన జర్నలిస్టులు తమ లక్ష్యసాధనలో సఫలీకృతులయ్యారని అన్నారు. సమాజసేవలో జర్నలిస్టుగా తాను నిజమైన సంతృప్తిని పొందానని ఆయన అన్నారు. సమాజంలో వృత్తినే దైవంగా భావించి సంవత్సరాల తరబడి పత్రికా రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. జర్నలిజం ఒక మహాసముద్రమని, ఈ రంగంలో ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవలసినది వుంటూనే వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో మీడియా రంగం ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి ఉండాలని, జర్నలిస్టులకు ఎంతో మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని పాతూరు, రాఘవపురం, చంద్రాపురం, కర్లేగూడెం, సీతానగరం, ఇప్పనపల్లి పలు గ్రామాల్లో రూ 65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను, పాతూరు రహదారి కల్వర్టుకు రూ 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన హై లెవెల్ వంతెను గురువారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో ఇండ్లను త్వరతగతిన పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలైన రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పథకం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు బీమా, రైతు భరోసా రూ 2 లక్షల రుణమాఫీ వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి మహోత్తరమైన పథకాలను అమలు పరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మర్కోడు టు కర్లేగూడెం బ్రిడ్జి పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. రాఘవపురం మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల విద్య పౌష్టికాహారం పై అడిగి తెలుసుకుని చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై దరఖాస్తు రూపంలో ఎమ్మెల్యేకి విన్నవించుకోగా అధికారులను ఆ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ రామనాథం,ఏఈ వినీత్, తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, డాక్టర్ రేవంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, సీనియర్ నాయకులు అతహర్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి వెంకన్న, కాంతు,సుతారి కృష్ణ, నాగేష్,పాయం సత్యనారాయణ,జాని, వీరభద్రచారి, వగలబోయిన సతీష్, భరత్, రవి, రాము, పార్టీ నాయకురాలు మాజీ సర్పంచ్ గలిగే సమ్మక్క, ఉప సర్పంచ్ కుర్రకమల, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ చంద్రభాను





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు డీఎస్పీ చంద్రభాను వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గుండాల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ సిబ్బంది కిట్‌బ్యాగులు, రికార్డులు, నేరాలకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ప్రతి నేరాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, వాగులు పొంగిపోవచ్చని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుండాల సీఐ యల్. రవీందర్, ఎస్.ఐ సైదా రవూఫ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ కైవసం చేసుకున్న శ్రీ చైతన్య పాఠశాల






లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ – 2025"ని కొత్తగూడెం లోని శ్రీ చైతన్య స్కూల్ కైవసం చేసుకుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని హేమచంద్రపురంలో గల భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ (బికేసిఏ ) మైదానంలో అండర్ 14 జట్లకు మధ్య జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం ఘనంగా ముగిసింది. ఈ ట్రోఫీ ప్రధానానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేష్ కుమార్ హాజరయ్యారు. ఫైనల్స్ మ్యాచ్ లో శ్రీ శారద విద్యాలయ స్కూల్ జట్టుపై నిర్ణీత 20 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని శ్రీ చైతన్య స్కూల్ జట్టు చేదించి విజేతలుగా నిలిచారు. విన్నర్స్, రన్నర్స్ జట్లకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై బలమైన సంకల్పంతో మక్కువ పెంచుకుంటే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించగలరని అన్నారు. ఈ టోర్నమెంట్ లో ఫైనల్స్ వరకు చేరుకొని విన్నర్స్, రన్నర్స్ గా నిలిచిన జట్లను ఆయన అభినందించారు. ఈ టోర్నమెంట్ కన్వీనర్లుగా మతిన్ (ఖమ్మం), పంతంగి సాయి నిరంజన్ (భద్రాద్రి కొత్తగూడెం), అర్గనైజర్లుగా బోయిని ప్రసాద్, మార్గం నరేందర్, పదిరి నర్సిరెడ్డి వ్యవహరించారు. ఈ ఫైనల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు క్రీడాకారులు, తల్లిదండ్రులు, పాఠశాల పీఈటీలు, యాజమాన్యాలు పాల్గొన్నారు.

# యూరియా ఎక్కువ రేటుకు అమ్మితే కఠిన చర్యలు





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఎరువుల దుకాణాలలో యూరియా మందు కట్టలు ఎక్కువ రేటుకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లందు ఏడిఏ. జి. చందులాల్ దుకాణాల యజమానులకు గురువారం తెలిపారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఎరువుల షాపులను ఇల్లందు ఎడిఎజి. లాల్ చంద్ , మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్నపూర్ణ లు తనిఖీ చేసారు. ఎరువుల డీలర్లకు సమావేశం నిర్వహించి, యూరియా బ్లాక్ చేసి ,ఎక్కువ రేటుకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుండి ప్రైవేట్ డీలర్లకు యూరియా వస్తే , వ్యవసాయ అధికారులు కూపన్లు జారి చేసి విక్రంచడం జరుగుతుందన్నారు. డీలర్లు అందరికీ యూరియా రాగానే సంబంధిత వ్యవసాయ అదికారి తెలియజేయాలని సూచించారు. డీలర్లు నానో యూరియాపై అవగాహన కల్పించాలని తెలిపారు.

# సత్తుపల్లిలో వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ నిర్మించాలి

### కార్పొరేట్ జి.ఎం.(సివిల్ ) వెంకటేశ్వర్లుకు మెమోరాండం అందజేసిన రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ లో వాకింగ్ ట్రాక్ స్విమ్మింగ్ పూల్లను నిర్మించాలని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి మెమోరండం అందించారు. అదేవిధంగా కార్పొరేట్ సివిల్ జి.ఎం, వెంకటేశ్వర్లు కు గురువారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సత్తుపల్లి జే.వి.ఆర్.ఓ.సి, కిష్టారం ఓ.సి.పి లలో ఉత్పత్తి ఉత్పాదనలో మొదటి స్థానంలో ఉన్నదన్నారు. ఉద్యోగులు నివసించే కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యంగావాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ నిర్మించాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారాజీఎం లకు మెమోరాండం అందజేసినట్లు తెలిపారు. ఈ సమస్యల్ని త్వరగా పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ అంశంపై జిఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చించి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సివిల్ డివైజియం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..





### వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు చట్టాలు అండగా ఉన్నాయి

### జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్న్యూస్) – అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక గోవింద్ సెంటర్లోని పెన్షన్ భవన్లో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోన్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి హాజరై మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి కొడుకులు, కూతుర్లు, సంరక్షణ అందించకపోవడం వలన వయోవృద్ధులైన తల్లిదండ్రులు నిరాధారణకు గురవుతున్నారన్నారు. ఆస్తులు పంచుకుంటున్నారే గాని వారికి ప్రేమను, సంరక్షణను అందించలేకపోతున్నారని నిరాధారణకు గురైన వయోవృద్ధులు చట్టాలు రూపొందించబడ్డాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ , సబ్ కలెక్టర్ అర్జీ పెట్టుకున్నట్లయితే ఎంక్వైరీ నిర్వహించి అట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని, అంతేకాకుండా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని మండల న్యాయ సేవ అధికార సంస్థను గాని, ఆశ్రయించినట్లయితే ఎటువంటి రుసుం లేకుండా అన్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. సెక్షన్ 144 భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ ద్వారా మనోవర్తి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దాసరి స్వామి దాసు, తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ పంచాయతీ కార్మికుల హామీలు

**మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**

**వేతనాలు నెలవారి సక్రమంగా చెల్లించాలి**

**సిఐటియు డిమాండ్**





కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నేటికీ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని హామీల అమలుకై పంచాయతీ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గుమ్మడవెల్లి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన గద్దల శ్రీనివాసరావు మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలు క్రమం తప్పకుండా బ్యాంకు ద్వారా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సి అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ ,రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా గుమ్మడవెల్లి కృష్ణ, అధ్యక్షులుగా గాంధర్ల ధనంజయ్, ప్రధాన కార్యదర్శిగా చర్ప సాంబశివరావు ట్రెజరర్ గా ఉప్పలి సాంబశివరావు లతోపాటు పదిమంది ని కమిటీ సభ్యులుగా కంగాల సురేష్, వడ్లకొండ శ్రీను, కొమరం ప్రశాంత్, మెంతిని శంకర్, కల్లూరి రమేష్ నిట్టా ప్రసంగిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కొమరం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ "యూటర్న్" యమ డేంజర్



- రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి.
- సైకిల్ పై రోడ్డు దాటుతుండగా ప్రమాదం
- ఆ యూ టర్న్ వద్ద తరచూ ప్రమాదాలు
- కొందరికీ గాయాలు, కొందరి ప్రాణాలు గాలిలోకి
- నివారణ చర్యలు చేపట్టాలని విన్నపాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలోఒక వృద్ధుడు దుర్మరణం చెందాడు. పెనుబల్లి గ్రామంలో కొత్తగూడెం రోడ్డులో బీసీ కాలనికి వెళ్లే యూ టర్న్ వద్ద సైకిల్ పై రోడ్డు దాటుతున్న వృద్ధుడిని కొత్తగూడెం వైపు నుండి విఎం బంజర్ వైపు వెళుతున్న కారు ఢీ కొట్టడంతో తలకి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన మంచాల పెద్ద వెంకటేశ్వరావు (65)గా గుర్తించారు. మృతుడు లింగగూడెం గ్రామం నుండి సైకిల్ పై ప్రయాణిస్తూ వైద్య నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కభలించింది. సమాచారం అందుకున్న విఎం బంజర్ ఎస్సై కే. వెంకటేష్ ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు వివరాలు సేకరించి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారుని పోలీస్ స్టేషన్ కి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతంలో ఈ ప్రదేశంలో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. జాతీయ రహదారి వాహనదారులు యూటర్న్ తీసుకునే క్రమంలో డివైడర్ వెడల్పు తక్కువగా ఉండడం డివైడర్ పై ఏర్పాటు చేసిన గిల్స్ వలన వాహనాలు కనిపించకపోవడం అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఈ నెలల క్రితం సైకిల్పై వస్తు తొమ్మిదో తరగతి విద్యార్థి లారీ ఢీకొట్టడంతో దుర్మరణం చెందాడు.



బైకులు కారులు ఢీ కొట్టి అనేకమంది వాహనదారులకు తీవ్ర గాయాలై ఆసుపత్రి పాలయ్యారు. కొందరు ప్రాణాలు గాలిలో కలిశాయి. ఆ ప్రదేశంలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు స్థానిక ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదన్న విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం రహదారిపై యూటర్న్ వద్ద డివైడర్ పై ఏర్పాటుచేసిన ఐరన్ గ్రిల్స్ ని కొంతమేర తొలగిస్తే కొంతమేర ప్రమాదాలు నివారించవచ్చున్న అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. భవిష్యత్తులో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టి ప్రాణ నష్టం జరగకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని హైవే అధికారులను ప్రజలు, బాధిత కుటుంబాలు కోరుతున్నారు.

## నేటి నుంచి తెలంగాణ పనుల జాతర ప్రారంభం.!

**- ఎంపీడీవో వెంకటేశ్వర్లు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర మండల పరిధిలో గ్రామీణాభివృద్ధి శాఖ-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం- ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి 2025 తెలంగాణ- "పనుల జాత ర" లో పలు అభివృద్ధి పనులు చేపడు తున్నట్లుగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలీ కుటుంబాల జీవనోపాదులను మెరుగుపరచడానికి ఒక ఆర్థిక సంవత్సరములో 100 రోజుల కనీస కూలీ పని కల్పించడానికి 2025-26వ ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. 2025లో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి గ్రామీణ ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి ఎమ్మెల్యే, ఎంపీ తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లుగా తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ,స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్), ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల సమన్వయంతో "పనుల జాతర 2025?కు ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు హన్సినీ- ఎంపిక

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





ఈ నెల 28 నా పూణే లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు జె. డి. హన్సినీ ఎంపిక యింది. స్థానిక హార్వెస్ట్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న హన్సినీ సర్ధార్ పటేల్ స్టేడియం కోచ్ అక్బర్ అలీ వద్ద కోచింగ్ పొందింది. ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 15 లో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీకి ఎంపికయింది. ఈ సందర్భగా పాఠశాల ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ రవి మారుతీ, పార్వతి రెడ్డి, అధ్యాపకులు, వాలీబాల్ కోచ్ లు అభినందించారు.

## మహాలక్ష్మిఅమ్మవారిని దర్శించుకున్న:- పెనుగొండ ఉపేందర్ రావు

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



మహాలక్ష్మి అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరిపై చూపాలని అమ్మవారి యొక్క కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరికి కలగాలని వాసవి క్లబ్ వైభవం వైరా జిల్లా ప్రతినిధులు పెనుగొండ ఉపేంద్రరావు గ్రంధి ప్రవీణ్ తెలియజేసినారు మహాలక్ష్మి మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద వాసవి క్లబ్ వైభవం వైరా అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పట్టు చీర, సారె ,అలంకరణ సామగ్రి తదితర వస్తువులను దేవాలయ పురోహితులు రాజశేఖర్ శర్మ కి అందజేస్తూ వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ వైభవం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు మిట్టపల్లి రాఘవరావు తాడికొండ రాము, కొణతం రాజారావు మిట్టపల్లి శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని అమ్మవారు ఆశీర్వచనాలు పొందినారు

## రైతులు నానో యూరియాతో అధిక లాభం

**-సింగరేణి మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 21)నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని కారేపల్లి మండల..వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాయంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్న నిర్వహించారు. పంటలకు నానో యూరియా స్పే చేయటం ద్వారా ఆకు ద్వారా మొక్కకు అందుతుందన్నారు. దీని వలన నత్రజని మొక్కలకు పుష్కలంగా అందుతుందన్నారు. యూరియా ద్వారా నత్రజని అందించే పక్రియతో 50శాతం నత్రజని గాలిలో కలిసి వృధ్ధా అవుతుందన్నారు. నానోయూరియా స్పేతో తక్కువ ఖర్చుతో అవుతుందన్నారు.నానో యూరియా లిక్విడ్ లో పురుగుమందు కలిపి స్పే చేసుకోవచ్చున్నారు. యూరియా కొరత లేదని, టటతులు యూరియాను అధికంగా నిల్వ చేసుకోవద్దాన్నారు. మండలంలో యూరియా సేల్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలతో పంట చేలలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు.వర్షాలకు దెబ్బతిన్నపంటల ప్రాథమిక సర్వే చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో ఎస్కె.మున్నీ,సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ సుజాత పై అసత్య ఆరోపణలు మానుకోండి



**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరం తరం కృషి చేస్తూ ఆర్యవైశ్యుల ఎదుగుదల ధ్యేయంగా పని చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరైనది కాదు పద్ధతి మార్చుకోవాలని ఆర్యవైశ్య సంఘం మరియు కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు మిట్టపల్లి నాగి,గ్రాంథి ప్రవిణ్ అన్నారు .వైరాలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఒక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్య ఆడబిడ్డను చైర్మన్ చేస్తే అభినందించాల్సింది పోయి నిధులు తేవడం లేదంటూ నిందలు వేయడం కరెక్ట్ కాదన్నారు .నిధుల కోసం ఆమె ఎంతో పోరాటం చేస్తుంది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఏ విధంగా ఎలాంటి సౌకర్యాలు కల్పించాలని దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రులతో నిరంతరం చర్చిస్తూ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తుందని అలాంటి కల్వ సుజాత పై ఆరోపణలు మనుకోవాలని సూచించారు. ఇదే విధంగా ఆర్యవైశ్యుల ఆడబిడ్డపై నోరు జారితే ఆర్యవైశ్యులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో. మిట్టపల్లి నాగేశ్వరరావు మిట్టపల్లి రాఘవరావు గ్రంధి ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి శ్రీనివాసరావు అనుములు భాస్కరరావు తాటికొండ రాము మైలవరపు శ్రీనివాసరావు రాయల నాగేశ్వరరావు కొణతం రాజారావు

## వైరా మున్సిపల్ కమిషనర్ బదిలీ

**-నూతన కమిషనర్ గా" గురులింగం"**


**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

వైరా మున్సిపల్ కమిషనర్ చింతా వేణు బదిలీ అయ్యారు. చింతా వేణు నల్గొండ జిల్లా నడికొండ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నడికొండ మున్సిపాలిటీ కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న గురులింగం వైరా మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చారు. శుక్రవారం గురులింగం బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 22 ఆగష్టు 2025

# ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకొస్తున్న ఎమ్మెల్యే మట్టా

**– గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ 8,9 వ వార్డ్, ఎన్టీఆర్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే మట్ట.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రజల వద్దకే ప్రజా పాలన అంటూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రజలతో మమేకమై వారి సమస్యను తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంలోనే గుడ్ మార్నింగ్ సత్తుపల్లి అను కార్యక్రమంలో భాగంగా అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి మార్నింగ్ వాక్ లో సమస్యలు పరిష్కరిస్తు సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వ వార్డ్, ఎన్టీఆర్ కాలనీ లో మార్నింగ్ వాకింగ్ చేస్తూ ప్రతి ఇంటి ముందుకు వెళ్లి వారి సమస్యలన్నీ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ లోని రోడ్లు మరియు డ్రైనేజి మరియు విధి లైట్స్ మరియు పరిశుభ్రత గురించి తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశిమిచ్చినారు. ఎమ్మెల్యే దంపతు లు మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డు లు నేరుగా పరిశీస్తాము అని, సత్తుపల్లి మున్సిపాలిటీని తిరిగి అభివృద్ధి పదం లో నడిపిస్తాము అని తమ ఆధ్వర్యంలో తప్పకుండా సత్తుపల్లి మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లోసత్తుపల్లి , మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, దూదిపాల రాంబాబు, చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, పింగుల సామ్యూల్ అలవాలా కరుణాకర్,ఐ శ్రీను, ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిషనర్ పర్యటన



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం 46వ డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రెయిన్ పైన స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్శనలో కమిషనర్ పనుల నాణ్యత, పరిమాణాలు, ఉపయోగిస్తున్న మెటీరియల్ ప్రమాణాలను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు , నాణ్యత ప్రమాణాల తో పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పారదర్శకంగా, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ జరుగుతున్నాయని, పనులు పూర్తయ్యాక ప్రజలకు సౌకర్యాలు మరింత మెరుగ్గా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ విభాగ అధికారులుతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. వార్డ్ ఆఫీసర్లతో సమావేశం



ఖమ్మం నగరపాలక వార్డ్ ఆఫీసర్లతో హౌసింగ్ బోర్డ్ డిఇ జగ్రామ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనుల గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది.

ఇందిరమ్మ గృహ నిర్మాణానికి సంబంధించిన పనులను గురించి చర్చించడం జరిగింది. ఇంటి నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పట్టాదారులకు తెలియజేయవలసిన విషయాలపై చర్చించుకున్నారు. ఈ సమీక్షలో హౌసింగ్ బోర్డ్ డిఇ ఏఈలు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**–బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు మండపాలు ఏర్పాటుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్థల ఏర్పాటు కొరకై సంబంధిత శాఖ వారితో అనుమతులు తీసుకోవాలన్నారు. నిర్వాహకుల ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాత్రి పది గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్ లను ఉపయోగించుకోవాలని, గణేష్ శోభయాత్ర డీజే లను ఉపయోగించరాదని పేర్కొన్నారు. మద్యం సేవించడం, అసభ్యకరమైన నృత్యాలు, పేకాటలను పూర్తిగా నిషేధించడమైందని పోలీస్ అధికారులు వచ్చినప్పుడు పాయింట్ పుస్తకం విధిగా సంతకం

# చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా లింగం రాంబాబు చిట్టూరి నరేష్



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**

చింతకాని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా లింగం రాంబాబు, చిట్టూరి నరేష్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారంచింతకాని మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగం రాంబాబు (నవభూమి), కార్యదర్శిగా చిట్టూరి నరేష్(ప్రజాపక్షం) ఉపాధ్యక్షుడిగా పెరిక నాగేశ్వరరావు(మనతెలంగాణ) ను ఎన్నుకున్నారు. అ సందర్భంగా నూతన కమి సభ్యులు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడతామని, ఇం స్థలాల సాధనకోసం కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినంధించారు.

# ఉత్తమ ప్రిన్సిపల్ విజయ కుమారికి సన్మానం

**– పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ జి విజయ కుమారి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు సాధించారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 26 సంవత్సరానికి గాను ఉత్తమ సేవలు అందించిన ప్రిన్సిపల్ జి విజయ్ కుమార్ ని జిల్లాస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ గా ఎంపికయ్యారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రిన్సిపల్ కి అవార్డుని అందజేశారు. ఈ సందర్భంగా అడివి మల్లెల గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాణిక్యమ్మ, ఉపాధ్యక్షులు ఈ. నాగరాజు, ప్రధాన కార్యదర్శి జే. రాము, కే. లక్ష్మీనారాయణ, జె. గోపి, జె. వెంకటకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ నాగ శిరోమణి, శిరీష, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఆర్మీ అనిల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన స్నేహితులు..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగస్టు 21)సూర్య తండా గ్రామ నివాసి ఆర్మీ జవాన్ బానోతు అనిల్ కుటుంబానికి వారి పదవ తరగతి స్నేహితులు 2009 బ్యాచ్ రూ.ఒక లక్షను రూపాయలు వసూలు చేశారు. వాటిని అనిల్ కుమార్ కుమారుడి పేరుతో కారేపల్లి బ్యాంకులో ఫిక్సిపాజిట్ చేసి వాటికి సంబంధించిన కాగితాలను గురువారం వారి కుటుంబ సభ్యులకు అందించామని వారు తెలియజేశారు. స్నేహితులు భగత్ సింగ్,భవనాసి అరుణ్,హిమబిందు,సందీప్, ప్రశాంత్,అశ్విని, ఉమా దేవి,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

బాల బాలికల కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక ఆధార్ కార్డు నమోదు ఆధార్ అప్డేట్ సెంటర్ ని ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. బాల బాలికలకు కొత్త ఆధార్ తో పాటు అప్డేట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ను పెనుబల్లి మండల కేంద్రంలో మండల విద్య శాఖ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ని ఏర్పాటు చేశారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లల ఆధార్ నమోదు చేసుకోవాలని ఈ సేవను ప్రతి ఒక్కరు సధ్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సత్యనారాయణ కోరారు.

# అంగన్వాడీ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలి.....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
-ఎన్.ఆర్.సి. సెంటర్ ల ఉపయోగంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి,-అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి, టాయిలెట్, విద్యుత్ సరఫరా పనులు పూర్తి
-100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో హాజరు నమోదు
-మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గురువారం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో తీవ్రమైన పోషకాహార లోపం గల పిల్లలు ఎంత మంది ఉన్నారు, వారిలో హెల్త్ సపోర్ట్ అవసరం ఉన్న పిల్లల జాబితా సిద్ధం చేసి న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ మద్దతుతో బాగు చేయాలని అన్నారు.న్యూట్రిషన్ రీహబిలిటేషన్ సెంటర్ నందు పిల్లలతో పాటు సహాయార్థం ఒక మనిషి కూడా చోటు కల్పించి అవసరమైన ఆహారం ఇతర ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. పిల్లల ఎదుగుదల మానిటరింగ్ ను నిర్లక్ష్యం చేస్తే ఖమ్మం జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదని, ఇతర జిల్లాలకు బదిలీ చేసుకొని వెళ్లి పోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.పిల్లల ఎదుగుదల మానిటరింగ్ రెగ్యులర్ గా చేయాలని, వైద్య సహాయం అవసరం ఉన్న పిల్లలను గుర్తించి, వారికి జిల్లా ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులచే అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. పోషకాహార లోపం గల పిల్లలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో వారికి చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని, ఎన్.ఆర్.సి. యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవసరమైన పిల్లలు, తల్లిదండ్రులు ఉపయోగించుకునే లా చూడాలని అన్నారు. పోషకాహార లోపం గల పిల్లల సంఖ్య రాబోయే రోజులలో తగ్గించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని అన్నా రు. ఎన్.ఆర్.సి. సెంటర్, జిల్లా ఆసుపత్రి లోని వైద్య నిపుణులు, బాలామృతం ప్లస్ సరఫరా వంటి చర్యలు పక్కాగా తీసుకో వాలని అన్నారు. పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులతో రెగ్యులర్ గా చర్చించాలని, ఎన్. ఆర్.సి. సెంటర్ కు వెళితే కలిగే లాభాలను వారికి వివరించాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ మహిళలు, పిల్లలు హాజరు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా 100 శాతం జరిగేలా చూడాలని, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం అవసరమైన మరమ్మత్తు పనులు సత్వరం పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్తి చేసిన పనులను పరిశీలించి అంగన్వాడీ టీచర్లు సర్టిఫై చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపిఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు.....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, -సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం
-నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఆగస్టు -21:**
ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గువ్వల గూడెం గ్రామంలో ఖమ్మం కోదాడ జాతీయ రహదారి నుండి బాల సముద్రం వరకు కోటి 55 లక్షల రూపాయలతో చేపట్టిన బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 25 లక్షలతో నిర్మించనున్న నేలకొండపల్లి ఏరియా పశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు, బుద్దారం గ్రామంలో 7 కోట్లతో చేపట్టిన నేలకొండపల్లి గండ్రాయి రోడ్డుపై బ్రిడ్జి పనులకు, అప్పలనరసింహాపురంలో 14 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గువ్వల గూడెం గ్రామంలో గతంలో 78 లక్షలు ఖర్చు చేసి అంతర్గత సిసి రోడ్లు వేయడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేశామని అన్నారు. గత 20 నెలల కాలంలో గువ్వలగూడెం గ్రామానికి 2 కోట్ల 60 లక్షల వరకు అభివృద్ధి నిధులు మంజూరు చేసామని అన్నారు.నేలకొండపల్లి పట్టణానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసామని, కోటి 59 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని అన్నారు. బౌద్ధ స్తూపం అభివృద్ధికి 2.5 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే వీటికి టెండర్లు పిలుస్తామని, గ్రంథాలయానికి 53 లక్షలు, మొత్తం కలిపి నేలకొండపల్లి మండల కేంద్రానికి దాదాపు 13 కోట్లు అభివృద్ధి కోసం అందించామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామంలో 45 లక్షలతో సిమెంట్ రోడ్డు, బుద్ధారం తండా రాజారం పేట నుండి అకారం వాగు వరకు 2 కోట్లు, బుద్దారం నుంచి రాజారం వరకు కోటి 97 లక్షలతో బీటీ రోడ్డు, మొత్తం గడిచిన 18 నెలల కాలంలో బుద్ధారం గ్రామానికి 11 కోట్ల 40 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయినా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ, ఉగాది నుంచి రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..!


**– ఎస్. బి. ఐ కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ వీరబాబు.**





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
సైబర్ నేరాలు పట్ల ఖాతాదారులు మోసపోకూడదని కామేపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గురువారం కళాజాత ద్వారా ఖాతాదారులకు అవగాహన కల్పించనైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలనేవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేసేనేరాలు. ఇవి వ్యక్తులకు సంస్థలకు ప్రభుత్వాలకు కూడా హాని కలిగించగలవు. అనుమతి లేకుండా కంప్యూటర్ సిస్టం లోకి చొరబడ్డం. నకిలీ ఇమెయిల్ లేదా వెబ్సైట్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం. మొదలగు వాటిని సైబర్ నేరాలు అంటారు. ఈ మధ్యకాలంలో ఈ సైబర్ సంస్కృతి ద్వారా ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో ఈ సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నవి ముఖ్యంగా ఖాతాదారులు తమ యొక్క పాస్వర్డ్ లను అపరిచిత వ్యక్తులకు తెలియజేయరాదు. ఖాతా ఖాతాదారులు తనకు ఏదైనా మోసం జరిగినట్టు తెలిసినట్లయితే వెంటనే సంబంధిత బ్యాంకు మేనేజర్ గారికి తెలియజేయాలి. అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ గాని మెయిల్ గాని వచ్చినట్లయితే వాటికి స్పందించకూడదు. ప్రతి ఖాతాదారులు తమ యొక్క లావాదేవీల కొరకు అపరిచిత వ్యక్తులను నమ్మరాదు. స్వయంగా బ్యాంకుకు వచ్చి తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ వీరబాబు. ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ కుమార్. గుగులోతు కుమార్. ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్. బ్యాంకు సిబ్బంది. ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారానికి విచ్చేయుచున్న అతిధుల ప్రోగ్రాం జయప్రదం చేయండి- దాసరి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన వైఎస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ విశ్వేశ్వర స్వామి సమేత విజయకనక దుర్గాదేవి మండపము, దేవాలయము ఆర్చ్, గంగారం గ్రామం బొడ్రాయి, చాకలి ఐలమ్మ భవనం, గంగారం యాదవ కమిటీ కమ్యూనిటీ హాలు, షాలేము ప్రార్థన మందిరము, గ్రామంలో సిసి కెమెరాల నిర్మాణము, డివైడర్ గ్రీనరీ తదితర పనులు పూర్తి అగుట వలన, ప్రారంభించుటకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీరామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘులు వీటిని ప్రారంభించుటకు శుక్రవారం గంగారం గ్రామానికి వచ్చుచున్నారు కాబట్టి గంగారం, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా ...



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గురువారం నాడు సత్తుపల్లి పట్టణం కు చెందిన 28 లబ్ధిదారులకు 28 చెక్కులు 9,88,500 రూపాయలు విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేసినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం లో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతున్నాయి అని తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**-ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయాలి**

**-మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన**

**-ఎంపీడీఓ తాళ్లూరి రవికి సమస్యలతొ కూడిన వినతి పత్రం**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.వర్షాలకు గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొందని,ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తక్షణమే పారిశుద్ధ పనులను చేపట్టాలని కోరారు. గ్రామాల్లో మండల వైద్య అధికారులతో వైద్య శిబిరాలను నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని ఆరోపించారు.పజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంద న్నారు .ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లో అర్హులను గుర్తించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు ప్రతి నెల రూ 2500లు ఇస్తానన్న హామీ అమలుకు నోచుకోలేదని, ఉపాది హామి కూలీలకు సంవత్సరానికి రూ 12 వేలు ఇస్తానని ప్రకటించి, ఆచరణను మరచారని విమర్శించారు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు డిమాండ్ చేసారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో తాళ్లూరి రవికి అందచేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ,మండల కార్యదర్శి బానోతు ధర్మ,జిల్లా నాయకులు ఎం రాజశేఖర్,రైతు సంఘం జిల్లా నాయకులు లింగాల వీరభద్రం,బైరు వెంకన్న, పార్టీ మండల నాయకులు వీ శరత్ బాబు,టినరసింహారావు,పోలబోయినకేశవరావు,నరసింహ పాల్గొన్నారు.

# పాల్వంచలో భారీగా గంజాయి, ఆయుధాలు పట్టివేత..



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ పట్టణంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అక్రమ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపారు. ఒరిస్సా రాష్ట్రం నుండి కేరళకు డీసీఎం వ్యానులో తరలిస్తున్న 106 కిలోల నిషేధిత గంజాయిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. మార్కెట్లో దీని విలువ సుమారు రూ 53 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా ఎక్సైజ్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారు కేరళకు చెందిన బిలాల్, తమిళనాడుకు చెందిన శ్యామ్ సుందర్, మరియు కాశీ నందన్ సంతోష్‌గా గుర్తించారు. అయితే, ఇదే కేసులో మరో నిందితుడు జేమ్స్ (తిరుచ్చికి చెందినవాడు) పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. నిందితుల వద్ద నుండి డీసీఎం వ్యాన్, ఒక కారు, ఆరు సెల్ ఫోన్లు, ఐదు రివాల్వర్లు, ఒక పిస్టల్, 12 ఖాళీ మ్యాగజైన్లు, 45 బుల్లెట్లు, రూ 35,500 నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.గంజాయి అక్రమ రవాణాపై పాల్వంచ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. గంజాయితో పాటు దొరికిన ఆయుధాల కేసును తదుపరి దర్యాప్తు కోసం పోలీసులకు అప్పగిస్తామని డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి వివరించారు. పట్టుబడిన ముగ్గురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపరిచారు. ఆయుధాలకు సంబంధించిన కేసును భద్రాద్రి జిల్లా పోలీసులకు అప్పగిస్తామని డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు .గంజాయి అక్రమాలను చాకచక్యంగా పట్టుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందాన్ని ఉన్నతాధికారులు అభిన ఒదించారు.

# సండ్ర ఆశీర్వాదాలు, పరామర్శలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లిలో జరిగిన వివాహ వేడుకకు హాజరైయ్యారు. పెనుబల్లి గ్రామానికి చెందిన బుర్రి సితారములు మంగమ్మ దంపతుల కుమారుడి వివాహానికి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబుతో కలిసి సండ్ర హాజరై వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మోకాలు శాస్త్ర చికిత్స చేయించుకున్న పెనుబల్లి గ్రామానికి చెందిన జినుగు ప్రేమానందాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తేజవత్ తావు నాయక్, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, మద్దెల పుల్లయ్య, పానెం నాగశ్వరావు, మద్దెల జోజి, వేము పాపయ్య, గౌస్, బెజవాడ కోటి, పంతంగి రాజు, ఉబ్బెనకోటి, మద్దెల వేణుగోపాల్, మద్దెల మధు, వేల్పుల సుజన్ రావు, వాడపల్లి బాలస్వామి, రాగి అభిషేక్ పాల్గొన్నారు.

# వైరా సాయిబాబా మందిరంలో సామూహిక కుంకుమ పూజలు



**వైరా సూర్య మేజర్ న్యూస్:ు** వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం సాయి నగర్ లో శ్రావణమాసం పురస్కరించుకుని గురువారం సాయి మందిరంలో మహిళలకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు కుంకుమ పూజలు కావలసిన పూజ సామాగ్రిని శిరిడి సాయి మందిర కమిటీ సభ్యులు అందించారు సామూహిక కుంకుమ పూజ లను శ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ మహిళలచే అత్యంత భక్తిశ్రద్ధలతో పూజ లు నిర్వహించారు 200 మంది మహిళ భక్తులు ఈ సామూహిక కుంకుమ పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమాలను మందిర కమిటీ సభ్యులు పర్యవేక్షించి వారికి కావలసిన సామాగ్రిని సమకూర్చారు కుంకుమ పూజల అనంతరం వచ్చిన మహిళలకు ప్రసాదములు అందించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో కుంకుమ పూజలు నిర్వహిస్తూ దసరా నవరాత్రి ఉత్సవాలు కార్తీక మాసపూజలు నిర్వహిస్తూ ఉన్నామని తెలిపారు.

# ఆశా వర్కర్లకు పారితోషికం వద్దు, ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలి



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-** ఆశా వర్కర్ల కు పారితోషికం వద్దు ఫిక్స్ వేతనం కావాలని, ప్రతినెలా మొదటి వారం లో జీతాలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 25 న కలెక్టరేట్ వద్ద ధర్నా,సెప్టెంబర్ 1 చలో కమిషనరేట్ (హైదరాబాద్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కవితకి వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిరక్షణ కోసం క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, వాళ్ళతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తున్నాదని వాపోయారు. వారి సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టరేట్ వద్ద ఈ నెల 25, సెప్టెంబర్ 1తేదీన హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మల్లీశ్వరి,లక్ష్మీ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో ర్యాంక్ సాధించిన

**:- డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య**



**వైరా సూర్య మేజర్ న్యూస్:ు-** వైరాకు చెందిన మిట్టపల్లి నాగేశ్వరరావు (గోల్డ్ షాప్) అనురాధ దంపతుల కుమార్తె డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య ఆల్ ఇండియా నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో 21685 ర్యాంకు సాధించింది. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి కామినేని హాస్పిటల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో ఐశ్వర్య కు ఆల్ ఇండియా ర్యాంకు రావటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి సత్యంబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు వై బుచ్చి రామారావు చెరుకూరి శ్రీనివాసరావు గద్దె నీరజ మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత రంగా సత్యనారాయణ నంబూరు శ్రీనివాసరావు షేక్ లాల్ అహ్మద్ రంగా వాసవి మిట్టపల్లి మంజుల రాయల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి సంధ్య రాయపూడి వెంకటేష్ రాయపూడి రజిని గజ్జల కృష్ణమూర్తి పెనుగొండ ఉపేందర్ రావు రాయపూడి నారాయణరావు ముళ్ళపాటి సీతారాములు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు నూకల అన్నపూర్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు

# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఆళ్లపాడు గ్రామస్తులు మరీదు పుల్లయ్య, కన్నమ్మ ల పెళ్లిరోజు సంద ర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థి మితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన పుల్లయ్య కమలమ్మా లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి



**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు**

**-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం**

**-తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రెయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు.ం



్రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళ ్లలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు.అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు.భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనలో శాంతి మార్గంలో ప్రశ్నించే గొంతుకలవుదాం...



**-ఖమ్మం కార్పొరేషన్ లో వడివడిగా ఆర్పివి నూతన కమిటీల నియామకాలు..**

**-ఖమ్మం కార్పొరేషన్ రహమత్ నగర్ నూతన కమిటీ నేతలకు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘన సత్కారం..**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

మన ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని భావించే కుట్రదారుల కుట్రలకు చెక్ పెడుతూ... ముస్లిం మైనార్టీ హక్కుల సాధనలో శాంతి మార్గంలో మనమంతా ప్రశ్నించే గొంతుకలవుదామనిరాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారుగురువారం ఖమ్మం నగరంలోనిరహమత్ నగర్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీనీ నియమించి, ఆనేతలకు సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు..ఈ మేరకు ఖమ్మం కార్పొరేషన్ లో ఆర్పివి నూతన కమిటీల నియామకాలు వడిగా వడిగా జరుగుతుండడంతో ఖమ్మం కార్పొరేషన్ లోని ఇతర డివిజన్లో గల ముస్లిం మైనార్టీల పెద్దలు యువత తమ ప్రాంతాలలో కూడా నూతన కమిటీల నియామకం జరగాలని భావిస్తున్నారు.. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా సంస్థను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా సంస్థ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. నూతన కమిటీల నియామకాలలో భాగంగా విద్యార్థి విభాగం, ఖమ్మం టౌన్ కమిటీ, ఖమ్మం నియోజక వర్గ కమిటీ, మేధావుల విభాగ కమిటీ-01 , -02, -03, దీన్ కమిటీ, పలు విభాగాలతో పాటు సంస్థ కమిటీల విస్తరణ ఉంటుందని ఖమ్మం నగరంలో ఇప్పటికే మోమినాన్, నిజాంపేట ప్రాంతంలో కమిటీల ఏర్పాటుతో నాయకులలో ఉత్సాహం ఉరకలు వేస్తుందన్నారు. ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో 60 కి 60 డివిజన్లు తమ సంస్థ నూతన కమిటీలు ఉండబోతున్నాయని ఇప్పటికే మూడు జిల్లాల్లో ఆయా గ్రామాలలో ఖమ్మం జిల్లాతో కలుపుకొని 100 కమిటీల ఏర్పాటు అనంతరం ఖమ్మం కార్పొరేషన్ లో ప్రవేశించడం జరిగిందని తెలిపారు.. ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం సంక్షేమమే ధ్యేయంగా తమ సంస్థ కార్యక్రమాలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు శాంతి మార్గంలో అల్లాహ్ దయతో, సంస్థ కార్యక్రమాల కార్యచరణ సిద్ధమైందని వెల్లడించారు.. ఇప్పటికే ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, సూర్యాపేట జిల్లా, నల్గొండ జిల్లాలలో కమిటీల విస్తరణ జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నామని పేర్కొన్నారు..గత అనేక ఏండ్లుగా కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పట్ల వివక్ష చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. భారత దేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనారిటీల భావిష్యత్, ముస్లిం మైనారిటీల ప్రతిష్టను ఇనుమడింపచేసేందుకే తాను రాజ్యాంగ పరిరక్షణ వేదికను స్థాపించడం జరిందన్నారు . దేశ హితం, సమైక్యత సమగ్రత, లౌకికత, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం విలువలను కాపాడేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఆర్ పి వి. సంస్థ రహమత్ నగర్ నూతన కమిటీ నియామకం..రాజ్యాంగ పరిరక్షణ వేదిక రహమత్ నగర్ నూతన కమిటీ నియామకం జరిగింది. కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మౌలాలి, సుభాని, గౌరవ సలహాదారులుగా షేక్ అల్లాబ ఖష్, షేక్ అల్లావుద్దీన్, సహాయ కార్యదర్శిగా జానీ, ఈసీ సభ్యులుగా అల్లావుద్దీన్, మస్తాన్వలి, మస్తాన్ భాయ్, అబ్దుల్, వహీద్, అనాస్, మీరాబాయిలను నియమించారు..నూతన కమిటీ నియామకం పట్ల ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముఖ్య బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.. ఈకార్యక్రమంలో ఆర్పివి నిజాం పేట అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా, మోమినాన్ అధ్యక్షులు అడ్వకేట్ నూరుల్ హక్, ఆర్.పి.వి. మోమినాన్ కమిటీ గౌరవ సలహాదారులు జనాబ్ సయ్యద్ ఇస్మాయిల్, జనాబ్ హాఫీస్ జాకీ ఉల్లాహ్సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాంపేట ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ - ఎ - ఖుబా మాజీ సదర్ మహమ్మద్, తిరుమలాపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ జనాభ్ జహంగీర్, నేలకొండపల్లి మండలం అధ్యక్షులు సుభాని, రెహమాన్, జర్నలిస్ట్ జానిపాషా శుభాకాంక్షలు తెలిపారు.

# కాంట్రిబ్యూషన్ పెంచిన విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలి

## -పి ఆర్ టి యు అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, రవికిరణ్




**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఖమ్మం అర్బన్ మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బి రవి కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు .సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని పి ఆర్ టి యు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ..... ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల అందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున హైదరాబాద్ లో ఇందిరా పార్క్ దగ్గర ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామని ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి ,ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని సిపిఎస్ ను రద్దు చేసే వరకు ఉద్యమించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ రకాల మెడికల్, జిపిఎఫ్, సరెండర్ లీవ్ ,మొదలైన బిల్లులు గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని, వాటన్నింటినీ దశలవారీగా మంజూరు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఇటీవల తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసిన కేజీబీవీ ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాన్ని మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గురుకులాలకు సంబంధించిన టైం టేబుల్ ను కూడా మార్చాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఏ దర్గయ్య సిబ్బంది సత్యనారాయణ ఎం రంగారావు ఎం అచ్యుతరావు కె వెంకట కుమారి జివి రమణ తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**-నిరుపేద పిల్లలకు విద్యావంతులు చేయడమే నా లక్ష్యం....**
**-ఉన్నవాడితో సమానంగా పేద పిల్లలు చదువులలో ఉన్నతంగా ఎదగాలి...**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాకరవాయి బచ్చోడు పైనంపల్లి సుబ్లేడ్ బీరోలు జల్లేపల్లి కొక్కిరేణి తిరుమలాయపాలెం తెట్టెలపాడు పిండిప్రోలు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 91 సైకిల్ ను నిరుపేద పిల్లలకు ఉచిత సైకిల్లో పంపిణీ కార్యక్రమం చేసినారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా ఉండేందుకు మా పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లల ఉన్నత చదువులకు సుదూర ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం లేక నడిచి వచ్చే పిల్లల సౌకర్యార్థం మా సొంత పి ఎస్ ఆర్ ట్రస్ట్ నుండి పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పినారు. పేద పిల్లల ఔన్నత్యాన్ని పెంపొందించి అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో నిలపటమే ఇందిరమ్మ ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఏ ఒక్కరు కూడా చదువుల విషయంలో వెనకడుగు వేయకుండా చదువుకోవాలని విద్యాపరంగా ప్రభుత్వం నుండి కావలసిన మౌలిక సదుపాయాలు అన్నింటిని ప్రభుత్వం ఏర్పరుస్తుందని పేదరిక అనే భేదం లేకుండా విద్యను అభ్యసించాలని. అదేవిధంగా జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పిల్లలకు మెరుగైన విద్యను అందించి పిల్లలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చదువు చెప్పాలని దేనితోపాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని గ్రామంలోని కుటుంబాలలో ఉన్న పిల్లలని ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్ళించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రైవేటు పాఠశాలలలో పిల్లలు చేరకుండా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని. ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను ఇంకా ఘనంగా పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఎంఈఓ శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయురాలు ఎం బి ఎం జ్యోతి విజయ్ కుమారి ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ టీ తులసి ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుజాత సిఆర్పి పప్పుల స్పందన వి వేణు పి లలిత టి సునీత వలి ఉమారాణి లక్ష్మణ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్లు ఉప్పునూతల నాగేశ్వరరావు జడల నగేష్ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కుప్పల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ మిరియాల విక్రం రెడ్డి పోట్ల కిరణ్ దూదిమెట్ల వెంకట్ లంజపల్లి శ్రీనివాస్ వెన్నం సుధాకర్ రెడ్డి తాటికొండ కిరణ్ సిరి గద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైపుద్దీన్ చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య రావూరి యాకుబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి చిరునామా నేషనల్ హైవే 365

**-నిర్లక్ష్యం వహించిన అధికారుల మరియు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి.**
**-గుండా ఉపేందర్ రెడ్డి బీజేపి నాయకులు**





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

అనునిత్యం ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పో తున్నారు, ఐన జాతీయ రహదారి అధికారులు మొద్దు నిద్ర విడటం లేదు. గత వారం రోజులుగా జరుగుతున్న మరమత్తులు నేటికీ పూర్తి కాకపోవడం వారి భాధ్యత రాహిత్యం తెలియచేస్తుంది. నిర్మాణ పనులు జరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఉండటం వలన గత రాత్రి కూసుమంచి ఫ్లై ఓవర్ వద్ద ప్రమాదం జరిగి ఒక వాహనదారుడి మరణానికి కారణం అయ్యారు. జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, కేవలం ఒక చిన్న రెడ్ కోన్ లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రమాదం జరిగిన తరువాత నిద్ర మేల్కొన్న అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం. జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టే ముందు కనీసం రోడ్డు మళ్లింపు చర్యలు తీసుకోకుండా, కేవలం ఒక వాహనం ప్రయాణించే దారి మత్రమే ఉంచి ప్రమాదాలకు కారణం అయ్యారు. కూసుమంచి ఫ్లై ఓవర్ తరువాత నిర్ణీత దూరం పాటించకుండా భద్రతా ప్రమాణాలు కు అనుగుణంగా కాకుండా ఎంట్రీ పాయింట్ ఇవ్వడం గమనార్హం. అత్యంత ప్రమాదకరంగా తల్లంపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి...లినిర్మాణం చేపట్టిన కొద్ది కాలంకే జాతీయ రహదారి అధ్వానంగా మారటం ప్రయాణికులను, వాహనదారుల ను ఆందోళనకు గురి చేస్తుంది. జాతీయ రహదారి. పూర్తి స్థాయిలో నిర్మాణం చేయకుండా టోల్ చార్జీలు మాత్రం వసూలు చేస్తున్నారు. జాతీయ రహదారి నిర్మాణం వెంబడి డివైడర్ల నిర్మాణం అసంపూర్తిగా వదిలి వేసి వాహనదారుల నుండీ డబ్బులు దండుకుంటున్నారు. ఫ్లై ఓవర్ ల కింద, పైన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా తగిన చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికీ ఐన సంబధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన సదరు కాంట్రాక్టర్ మరియు జాతీయ రహదారి మేనేజర్ పైన విచారణ చేపట్టి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు..

## ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఈనెల 25 26 తేదీల్లో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ )తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను వి జయవంతం చేయాలని స్థానిక నీలం రామచంద్రయ్య భవన్లో పోస్టర్లు ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ కల్లూరు డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించినా రు కానీ దాల్వ పంటకే ఇప్పటివరకు బానిస వేయలేదు వెంటనే రైతు ఖాతాలో వేయాలని మరియు రుణమాఫీ రెండు లక్షలు రైతు బంధు పథకాలను అమలు చేయాలని ఖరీఫ్ పంటకు రైతులకు అవసరమైన యూరియా ఎరువులు పురుగుమందులు సబ్సిడీపై అందించాలని.

బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న నకిలీ మందులను విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. పంటలు గిట్టుబాటు ధరలపై సి ప్లస్, 2 స్వామినాథన్ సిఫారసులపై ఎమ్మెస్ పి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై నిరంతరం రైతు సంఘం పోరాటం చేస్తుంది అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ కల్లూరు డివిజన్ అధ్యక్షులు ఓగ్గు నాగిరెడ్డి తాటి రాజు కందిమల్ల నాగ ప్రసాద్ బొజ్జ విశ్వనాథం నడికుదురు భాస్కర్ ఆదాం దుంప రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా కు వ్యతిరేకంగా మైనర్ పిల్లలతో ర్యాలీ నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గల్లా వినతి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

పాలస్తీ నాకు అనుకూలంగా కొన్ని ప్రైవేటు స్కూళ్లు వారి యొక్క మైనర్ పిల్లలతో ఎటువంటి అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహించడమే కాకుండా భారత ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా మైనర్ పిల్లలతో నినాదాలు ఇప్పించడం, మరియు కొందరు భారత ప్రధానమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రసంగించడంపై, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు బిజెపి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు భూపాలపల్లి జయశంకర్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ ఫిర్యాదు చేశారు .ఈ విషయంపై ఆగస్ట్ 13 న గల్లా సత్యనారాయణ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో స్పందించిన కేంద్ర హోం శాఖ వెంటనే దీనిపైన విచారణకు ఆదేశిస్తూ దానికి సంబంధించిన ప్రతులను గల్లా సత్యనారాయణ కు పంపటం జరిగింది. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారి ఆలోచన విధానాలను పసి పిల్లలపై రుద్దే విధంగా ప్రయత్నించటం అత్యంత బాధాకరమని, మైనర్ బాల బాలికలను వెంటపెట్టుకొని మండుటెండలో ఖమ్మం నగరంలో ర్యాలీ పేరుతో పాలస్తీ నాకు అనుకూలంగా నినాదాలు ఇప్పిస్తూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి వ్యతిరేకంగా నినాదాలు చేపిస్తూ భారత ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పసిపిల్లలతోటి పాలిస్తే నాకు జై అనిపించటం దేనికి సంకేతం అని అన్నారు, పాలస్తీనా దేశంలో గాజా పట్టణం పైన ఇజ్రాయిల్ దేశం దాడి చేస్తుందని దానికి ప్రధాన కారణం నడిపిస్తుంది అమాస్ పేరుతో ఉన్నటువంటి తీవ్రవాద సంస్థని అటువంటి తీవ్రవాద సంస్థలకు అనుకూలంగా భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా ఖమ్మం పట్టణంలో ర్యాలీ తీయడం చూస్తా ఉంటే అనేక అనుమానాలకు తావిస్తూ ఉందని దీనిపైన కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాల్సినటువంటి అవసరం ఉందని, ఈ ర్యాలీలో ఎప్పుడూ కనపడనటువంటి కొందరు కొత్త వ్యక్తులు గాజాకు అనుకూలంగా పాలస్తీ నాకు అనుకూలంగా భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇప్పించటం చూస్తుంటే దీనిపైన దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉన్నదని, అందుకే కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు, ఎన్ .సి.సి. యూనిఫామ్ వేసుకొని రావాలని కొన్ని పాఠశాలలు విద్యార్థులకు ఆదేశాలు జారీ చేసి డ్రెస్ తో ర్యాలీలో పాల్గొనే విధంగా విద్యార్థులను వేధించటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు, కొన్ని పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అప్రమత్తతతో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, దీనిపై దర్యాప్తుకు ఆదేశించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు

## సీపీఎం సానుభూతిపరురాలు మృతి...

### నివాళులర్పించిన తమ్మినేని...

**ఏదులాపురం మున్సిపాలిటీ**

**సూర్య మేజన్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరాలు తమ్మినేని నీలమ్మ(89) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. నీలమ్మ మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. తమ్మినేనికి మృతురాలు నీలమ్మ స్వయానా చిన్నమ్మ.. మృతురాలికి ఓ కుమారుడు,కుమార్తె ఉన్నారు. నీలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా నాయకులు కల్యాణం వెంకటేశ్వరరావు,బండి పద్మ,షేక్ బషీరుద్దీన్,నంద్ర ప్రసాద్,తుమ్మ విష్ణు,తమ్మినేని కోటేశ్వరరావు,విజయలక్ష్మి,యల్లంపల్లి వెంకట్రావు ,నాగయ్య,కమలమ్మ,పీ.నాగేశ్వరరావు,మడిపల్లి వెంకన్న, పీ.ఉపేందర్,వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# విద్య కోసం నియోజకవర్గానికి 497 కోట్లు కేటాయించాం

-ఇందిరమ్మ ప్రభుత్వం పెదల కోసం పని చేస్తుంది

- రాష్ట్ర గృహ నిర్మణ, రెవిన్యూ,సమచార శాఖ మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రం లో పేద విద్యార్థుల ను ఉన్నత చదవులు చదవడానికి ప్రభుత్వం పని చేస్తుంది అని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో గురువారం పర్యటించారు. మండలంలోని బోదులబండ గ్రామం లోని హైస్కూల్ నందు పియస్ ర్ ట్రాస్ట ద్వారా సైకిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యార్థుల చదువు పై దృష్టి పెట్టి పెద్ద విద్యార్థుల కోసం పని చేస్తుంది.ప్రైవేట్ సెక్టర్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉండాలి ప్రతి పాఠశాలలో 100% ఉత్తీర్ణత వచ్చేటట్టుగా పనిచేయాలి .విద్యార్థులలో నైపుణ్యం వెలికి తీయాలి. ప్రభుత్వ పాఠశాల పై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా పనిచేయాలి. నియోజకవర్గ వ్యాప్తంగా దూర ప్రాంతం నుంచే వచ్చే బాలికలకు 500 సైకిళ్ళును పంపిణి చేస్తున్నం అన్ని తెలిపారు.అనంతరం గువ్వలగూడెం గ్రామం నుండి బాలసముద్రం రోడ్డు కు శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో పశువైద్యశాలకు శంకుస్థాపన చేశారు. భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండలం నాయకుడు కుంచం బిక్షం కుమార్తె కు ఇటివలే వివాహ కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుద్దారం రాయిగూడెం గ్రామల మధ్య ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. అప్పలనరసింహపురం గ్రామంలో సీసీ రోడ్ల కు శంకు స్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,బచ్చలకురి నాగరాజు,జెర్రిపొతుల అంజిని, కడియాల నరేష్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లె బోయిన ఉపేందర్, పొలంపల్లి నారయణ, కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని విజయ్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ,మామిడి వెంకన్న,ఈవ్వరి శ్రీనివాస్ రెడ్డి,మరికంటి రమేష్, గండు సైదులు,గొపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

వైరాటౌన్(సూర్య న్యూస్):-





స్థానిక మండల పరిధిలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠ శాలను గురువారం మండల ఎమ్మార్వో కెవి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టోర్ రూమ్, కిచెన్,డైనింగ్ హాల్,తదితర వాటిని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యంను ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు.కూరగాయలు ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ ఉంచకుండా పాత్రలలో భద్రపరచాలని వాటిపై తప్పనిసరిగా మూతలు బిగించాలని హితవు పలికారు.ప్రతిరోజు భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు.భోజనం వండిన తర్వాత కూడా విద్యార్థులకు వడ్డించటానికి ముందు రుచి చూడాలని నిర్వాహకులను ఆదేశించారు.నాసిరకమైన బియ్యం,నూనే ఇతర సరుకులు సరఫరా జరిగితే వెంటనే తమ దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిర్లక్ష్యానికి తావు లేకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట పలు అధికారులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సాదర స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డి

-నామినేషన్ కు ముందు పార్లమెంట్ వద్ద కలిసిన రామసహాయం



ఢిల్లీ: ఉప రాష్ట్రపతి పదవికి ఇండియా కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా గురువారం పార్లమెంట్ వద్దకు విచ్చేసిన.. జస్టిస్ బీ.సుదర్శన్ రెడ్డికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సాదర స్వాగతం పలికారు. పార్లమెంట్ ఆవరణలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల ఎదుట నివాళులర్పించడానికి ఇండియా కూటమి మిగతా ఎంపీలతో కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తోడ్కోని వెళ్లారు. ఈ సందర్భంగా జస్టిస్ కు ఎంపీ రామసహాయం శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఆర్థిక తోడ్పాటునివ్వండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఆర్థిక తోడ్పాటునందించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కోరారు. గురువారం కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్ లతో పార్లమెంట్ కు వెళ్లి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఈ మేరకు కలిశారు. తెలంగాణకు సంబంధించిన కీలక ఆర్థిక విషయాలపై చర్చించడంతోపాటు.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు తప్పక ఆర్థిక సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కోండ్రు హుస్సేన్ కు అమెరికా ఆహ్వానం

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోక్ డాన్సర్ మరియు మ్యూజిక్ ప్లేయర్ కోండ్రు హుస్సేన్ కు అమెరికా లోని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగే సిల్వర్ జూబ్లీ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడానికి గాను ఆహ్వానం అందడం జరిగింది. ప్రపంచ స్థాయి వేదిక పై తన కళను ప్రదర్శించడానికి అవకాశం కల్పించిన టీడీఫ్ ఫోరం మాజీ ప్రెసిడెంట్ ఏనుగు లక్ష్మారెడ్డి గారికి మరియు ప్రముఖ తెలంగాణ జానపద గాయకులు దండేపల్లి శీనన్నకు హుస్సేన్ ధన్యవాదాలు తెలియజేశాడు, ప్రపంచ దేశాలలో తన కళను ప్రదర్శిస్తున్నందుకు మండల తోటి కళాకారులు కొమ్ము రమేష్ ,పీడియాల రామ్-లక్ష్మణ్, కోలాటం మాస్టర్ మధు తదితర కళాకారులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

## రామారావు దశదిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామా నికి చెందిన వార్తా విలేఖరి పిన్ని సత్యనా రాయణ సోదరుడు కీర్తి శేషులు పిన్ని రామారావు దశదిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, జర్నలిస్టు జిల్లా నాయకులు కూరాకుల గోపి, పిన్ని సత్యనారాయణ మరియు దుంపటి నగేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కు వినతి



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

,,,,,,, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ గా హెచ్ ఆర్ మోహన్ ను నియమించాలని ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత వేల్పుల మురళి కోరారు ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ గా మోహన్ నియమించాలని ప్రజల్లో ఆదరణ ఉంది రాష్ట్ర మొత్తం విస్తృతంగా తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగంలో చురుకైన పాత్ర పోషిస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకురావడంలో తన వంతు పాత్ర పోషించారని దళితులను ఐక్యంగా ఉంచడంలో ముందుంటున్నారని వారు అభిప్రాయపడ్డారు ఇలాంటి నాయకుడిని మనం గుర్తించి దళితులకి పార్టీకి అండగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని హెచ్ ఆర్ మోహన్ నియమించాలని సమస్య ఉంటే వెంటనే స్పందించి పార్టీ దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయనకు మించిన నాయకుడు లేడని విలేకరుల సమావేశంలో వేల్పుల మురళి తెలిపారు.

## కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఢిల్లీ: కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కర్ లతో కలిసి.. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ( పీఎంకే ఎస్ వై ) కింద అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల, సంరక్షణ చర్యలు చేపట్టాలని, స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

## యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చొరవ చూపాలి - మాజీ ఎంపీ నామ

-రైతాంగానికి యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలి - మాజీ ఎంపీ నామ



ఖమ్మం (సూర్య బ్యూరో): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా చూడాలని, యూరియా నిల్వలు కావాల్సిన మేర అందుబాటులో ఉంచి రైతులకు సకాలంలో అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక రైతు బిడ్డగా ఖమ్మం ప్రజల దీవెనలతో తనను రెండు సార్లు పార్లమెంట్‌కు పంపించినప్పుడు పార్లమెంట్‌లో రైతుల సమస్యల కోసం పోరాటం చేశానని అన్నారు. నాడు పార్లమెంట్ సాక్షిగా యూరియా లభ్యత విషయమై పలు లిఖిత పూర్వక ప్రశ్నలు సంధించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా సరైన సమయంలో పంపించాలని లేఖలు రాయడం తో పాటు, లోక్ సభలో మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఎరువుల సరఫరా కోసం రైల్వే వ్యాగన్లు అదనంగా అందుబాటులో కావాలని నాటి రైల్వేమంత్రిని కూడా కలవడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటంతో పాటు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయాన్ని కూడా నామ గుర్తు చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాని ఎరువుల కొరత ఇవాళ వచ్చిందని ఆయన అన్నారు. అప్పుడు కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు తీసుకున్నందువల్ల ఎటువంటి ఇబ్బంది రాలేదని తెలిపారు. ఇప్పుడు మాత్రం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఎరువుల కోసం రైతులు పెద్ద క్యూలైన్లు కడుతున్నారని, యూరియా కోసం దుకాణాల ముందు పడిగాపులు పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని నామ ఆవేదన వ్యక్తం చేశారు. యూరియాను రైతులకు ఎక్కువ ధరలకు అమ్మకుండా, అవసరమైన మేరకు వారికి తక్షణం అందించాలన్నారు. కొంతమంది వ్యాపారులు యూరియాతో పాటు ఇతర ఎరువులు, పురుగుమందులు కూడా కొనాలని రైతులపై ఒత్తిడి తేవడాన్ని అరికట్టాలని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యవసాయ అధికారులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎక్కువ ధరలకు అమ్ముతూ రైతులను ఇబ్బంది పెట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నామ డిమాండ్ చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎరువుల కోసం అల్లాడే పరిస్థితిని అరికట్టకపోతే పంటల దిగుబడి తగ్గి మార్కెట్‌లో ధరలు పెరిగి సామాన్య ప్రజలు కూడా కష్టాల్లో పడతారని నామ స్పష్టం చేశారు.

## పాలేరు నియోజకవర్గం దైవ సేవకుల కూడిక

-సన్మార్గంలో నడిపించే దేవుని సేవకులు అవసరం

-పాలేరు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బి.వి.రత్నం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

సన్మార్గంలో నడిపించే దేవుని సేవకులు దేవుడికి అవసరం అని పాలేరు నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బివి రత్నం పేర్కొన్నారు. మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో పాలేరు నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కూడిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవుని సన్నిధిలో విశ్వాసుల పిల్లలను దేవుని సత్యమార్గంలో నడిపించే విధంగా బోధించాలని సూచించారు.దేవుని ఎరిగిన ప్రతి ఒక్కరూ ఈ లోకంలో సజీవ సాక్షులుగా నిలిచి నడవాలని కోరారు. మన సేవ పరిచర్యలో మన క్రియలను బట్టి అనేకమంది యేసుని అంగీకరించడానికి అవకాశం కల్పించాలని సూచించారు.



యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదని నడుస్తూ నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ పాస్టర్, ఫెలోషిప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న దాతలు

-దాతలు సేవలు అమోఘం

-కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల

-మా సహకారం ఎల్లప్పుడూ మీకు ఉంటుంది

- బీమవరపు పుల్లారావు

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని తుర్కగూడెం పాఠశాలలో దాతలు అందించిన డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ.. సుమారు లక్షన్నర రూపాలయలు ఖర్చు చేసి విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు, గ్రీన్ బోర్డులు అందించి తమ దాతృత్వం చాటుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రకాశ్ ప్రాజెక్ట్స్ అధినేతలు బత్తినేని ప్రకాశ్,స్వాతి లు బీమవరపు పుల్లారావు ద్వారా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బీమవరపు పుల్లారావు మాట్లాడుతూ తాను కూడా గవర్నర్ స్కూల్ లో చదివాము అని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం ద్వారానే మాత్రమే అన్ని వర్గాల విద్యార్థులకు మంచి చదువులు



అందుతాయి అని తెలిపారు. రాబోయే కాలంలో కూడా తమ కుటుంబం నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు . అనంతరం ఈ సందర్భంగా పుల్లారావును స్కూల్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం నరేంద్ర, వై విక్రమ్, కే బాబ్జి, ఎంఎ జబ్బార్, ఏఎపీసీ చైర్ పర్సన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ సుభాషిణి, రాధిక, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, జాఫర్ , గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## దౌర్జన్యంగా నా స్థలాన్ని ఆక్రమించుకుంటున్నడు

-ఇదేమని ప్రశ్నించగా దారుణంగా దౌర్జన్యానికి పాల్పడ్డాడు

-మహిళ అనే కనీస సోది లేకుండా దాడి చేశాడు,-అక్రమ ఆక్రమణ దారునిపై చర్యలు తీసుకోవాలి

-అధికారులకు మొరపెట్టుకుంటున్న బాధితురాలు ఎస్.కె హసీనా

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్





తనకున్న స్థలాన్ని ఆక్రమించుకొని దౌర్జన్యంగా పిల్లర్లతో నిర్మాణం చర్యలు చేపట్టాడని, ఇదేమని ప్రశ్నించగా తాను మహిళా అనే సోయి లేకుండా దౌర్జన్యానికి పాల్పడి దాడి చేశాడని, అతనిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు ఓ మహిళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీసు, రెవిన్యూ అధికారులను వేడుకుంటున్నారు. స్థానిక త్రీటౌన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ పైపుల కంపెనీ వద్ద తనకు 50 గజాల స్థలం ఉన్నదని, తనకు ఆర్థిక స్తోమత కుదరకపోవడంతో ఖాళీ స్థలంగా ఆ ప్లాట్ ఉందన్నారు. నా స్థలం పక్కనే ఆ ప్రాంతానికి చెందిన మారోజు రాజు అనే వ్యక్తి తన స్థలంలో ఇల్లు కట్టుకుంటూ నా స్థలాన్ని ఆక్రమించి నా స్థలంలో పిల్లర్లు నిర్మించడాన్ని తెలుసుకొని వెళ్లి అడ్డుకున్నానన్నారు. ఈనెల 18వ తేదీన నా ప్లాట్టు కి వెళ్లి చూడగా అతను అక్రమంగా దౌర్జన్యంగా స్థలాన్ని ఆక్రమించి ఆ ప్లాట్ లో పిల్లర్ల తో నిర్మాణపు పనులు చేపట్టడాన్ని తాను ప్రశ్నించానన్నారు. వాటిని తొలగిస్తుండగా తనను అడ్డుకొని తనపై దౌర్జన్యంగా వ్యవహరిస్తూ నోటితో చెప్పలేని విధంగా బూతులు తిట్టాడన్నారు. లేకుండా తనపై దౌర్జన్యానికి పాల్పడి నెట్టు వేశాడు అన్నారు. అతని దౌర్జన్యానికి గురైన తాను కిందపడి దెబ్బలు తగిలాయి అన్నారు తన కుడికాలు తొంటి భాగం తీవ్రంగా దెబ్బ తగిలింది అన్నారు. కిందపడి తాను కేకలు వేయగా ఆ పరిసరాల్లో ఉన్నటువంటి వారు వచ్చి తనను కాపాడారన్నారు. అతను పూనకంతో ఊగిపోతూ నీ అంత చూస్తానని చెప్పి బెదిరించి వెళ్లాడని ఆమె ఆరోపించారు. తనకు మారోజు రాజు నుండి తన ప్రాణానికి ముప్పు ఉందని, అతనిపై చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలన్నారు. నా ప్లాట్ ను నాకు అప్పగించే విధంగా తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె పోలీసు అధికారులను రెవిన్యూ అధికారులను వేడుకుంటున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## బీజేపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. గురువారం రామవరం సాధన గ్రౌండ్‌లో అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ వెలన్ కుమార్ తండ్రైన దొరై మెమోరియల్ రెడ్ బాల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని, ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్ లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు.క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాక్షించారు కామేష్ కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతుకురి ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు ఎక్కువ నిధులను కేటాయించడం జరుగుతుందని, భవిష్యత్తులో గ్రౌండ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలెన్ కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, మోరె రమేష్, అప్పారావు,అశోక్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ ఆంజనేయ ఏజెన్సీస్‌ను ప్రారంభించిన మడత

## ఇల్లందులో అందుబాటులో ఉండనున్న ఎన్ రిచ్ ప్యూర్ మినరల్ డ్రింకింగ్ వాటర్ బాటిల్స్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలో ఇప్పుడు అందరికీ ఎన్రిచ్ ప్యూర్ మినరల్ డ్రింకింగ్ వాటర్ బాటిల్స్ అందుబాటులో ఉన్నాయని డిస్ట్రిబ్యూటర్ కూతురు అరుణ్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం సంజీవ ఆంజనేయ ఏజెన్సీస్ ను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి, కూతురు అరుణ్ కుటుంబసభ్యులు, ఏక్తాహౌస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క, సారక్క విగ్రహ ప్రతిష్ట



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని అనంతోగు, తిర్లాపురం గ్రామాల మార్గం మధ్యలో శివశక్తి గలిగ అఖిల,రుపేష్ దంపతుల ఆధ్వర్యంలో సుమారు రూ. 6 లక్షల విలువైనసమ్మక్క, సారక్క దేవతల విగ్రహాలను గురువారం అత్యంత భక్తి,శ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ఆయా గ్రామాల మహిళలు బోనాలతో,డప్పు డోలీల నడుమ అర్ధనారీశ్వరులతో (హిజ్రాయిల్) పునకాలతో పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠించిన అనంతరం భక్తులు, కుటుంబ సభ్యులు, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు చల్లగా ఉండాలని దేవతలను కోరారు.

# జ్వరంతో బాలుడు మృతి



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మండలం పరిధిలో మారుమూల ఏజెన్సీ గ్రామమైన టువంటి ఎలకలగూడెం గ్రామానికి చెందిన సవలం రవికుమార్ అనే బాలుడుకి (7) జ్వరం బాధపడుతుండగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు వైద్యులు బాలుడి పరిస్థితి విషమం విషమంగా ఉండటంతో మెరుగైన వచ్చిం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు.

# యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తున్న ఏటిసి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని ఐటీఐ కృష్ణసాగర్ వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటిసి ) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు మరియు తరగతి గదులను పరిశీలించారు.తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకుని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ పద్ధతులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఏటిసి వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగాలి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి మరియు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏటిసి వంటి శిక్షణా కేంద్రాలు ఈ దిశగా మైలురాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు.ఈ కేంద్రంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సి ఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయివుండాలని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ భద్రాచలం పర్యటన జయప్రదం చేయండి

## భద్రాచలంలో ఏ ఎన్నిక వచ్చిన గులాబీ జెండా ఎగరాలి..

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలి

## టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు..






**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పర్యటన సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గురువారం స్థానిక హరిత హెూటల్‌లో భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. త్వరలో జరగబోయే ఏ ఎన్నికల్లో అయినా భద్రాచలంలో టిఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆయన జోష్యం చెప్పారు. వచ్చే నెలలో భద్రాచలం కు రానున్న కేటీఆర్ పర్యటన జయప్రదం చేయాలని, భద్రాచలం గులాబీ మయం అవ్వాలని పార్టీ శ్రేణులు , సమిష్టంగా కలసి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు, మండల పార్టీ అనుబంధ రంగాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు విద్యార్థి యువజన ఆటోయూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలి : సిఐటియు డిమాండ్





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాచలం స్థానిక నెహ్రూ మార్కెట్‌లో గురువారం తెల్లవారు జామున జరిగిన బ్లీచింగ్ ఫైరింగ్ ప్రమాదంలో నష్టపోయిన పండ్లవర్ధక సంఘం వాళ్ళని ఆదుకోవాలని సిఐటియూ జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు.గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా బ్లాస్టింగ్ జరిగి ఫైరింగ్ లో పెద్ద ఎత్తున మంటలు పైకెగసి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు షాపులు పూర్తిగా ధ్వంసం అయినాయని ఆ షాపులలో ఉన్నటువంటి బ్లీచింగ్ పౌడర్ ఒత్తిడికి లోనై బ్లాస్ట్ అయిన సంఘటనలో షట్టర్ కూడా ఊడిపోయి దూరంగా పడి అటూ ఇటూ ఉన్న రెండు షాపులు పూర్తిగా దగ్ధమైనాయని పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఆ చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు లోనైనారని తెల్లవారుజామున కాబట్టి ప్రాణ నష్టం జరగలేదని, అదే పగలయితే చాలామంది వ్యాపారు లు చుట్టుపక్కల ఉండే వారిని చాలా తీవ్ర నష్టం జరిగేదని కానీ పక్కనున్నటువంటి రెండు పండ్ల షాపులలో ఉన్నటువంటి ఐదు నాలుగు చక్రాల బండ్లు పూర్తిగా కాలిపోయినాయని సుమారు లక్ష రూపాయల పండ్లు మొత్తం ఖాళీ బూడిదయ్యాయని కావున ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని దీనికి కారకులు ఎవరని ఆ నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారని సిఐటియు నాయకులు, ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్ బాబు,లు డిమాండ్ చేశారు. కావున అధికారులు దీనిపై దర్యాప్తు జరిపి నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా జరిగిన పై రింగ్ షాపుల్ని సిఐటియు నాయకులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారని కావున అధికారులు ఊరికి నడిబొడ్డులో ఇలాంటి ప్రమాదకరమైన బ్లీచింగ్ పౌడర్ లాంటి వాటికి స్టాక్ పెట్టుకోవటానికి పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని మరలా ఒకసారి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలని అధికారులను కోరినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పండ్ల వర్తక సంఘం నాయకులు, వి రాము బాలాజీ, వాసు, శ్రీను, రాము, జానీ, బాలకృష్ణ, అనేకమంది పండ్ల వర్తక సంఘం నాయకులు, సిఐటియు, నాయకులు పాల్గొన్నారు

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



### వాగులు, వంకలు దాటిన ఎమ్మెల్యే పాయం

**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో వాగులు వర్రెలు దాటి పేదల కౌగిట్లో ఉండేందుకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ఆళ్లపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసి పేదల బడుగు వర్గాల ప్రజలను కలుసుకునేందుకు వాగులు, వంకలు దాటి పేదల కష్టాలను తీర్చేందుకు తన వంతు కర్తవ్యంగా పర్యటించిన ఎమ్మెల్యే పాయం పర్యటనను పలువురు గిరిజనులు హర్షిస్తున్నారు. చంద్రాపురం, కర్ణేగూడెం గ్రామాలకు చెందిన గిరిజనులు ఎమ్మెల్యే రాకను



ఎదురుచూస్తూ టూ వీలర్ ద్విచక్ర వాహనంపై వచ్చిన ఎమ్మెల్యేకి తదితర గ్రామాల ప్రజలు అఖండ స్వాగతం పలికారు. గ్రామస్తులతో ముచ్చటించి ఎమ్మెల్యే వారి పరిస్థితులను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కార దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యంగా తాగునీరు రోడ్డు విద్య వైద్యం లాంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇల్లు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి వృద్ధాప్య పెన్షన్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గిరిజనులు మమేకం చేసి వారిని ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేసేందుకు ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేస్తున్నారు. దీంతో అక్కడున్న ప్రజలు కేరింతలు కొడుతూ ఘన స్వాగతం పలికారు.

# ఇల్లందులపాడు చెరువు అలుగు బ్రిడ్జి నిర్మాణంపై వీడని మిస్టరీ

### మాజీ కౌన్సిలర్ నిధులను కాజేశారని ఆరోపణలు

### విచారణ చేపట్టాలని పట్టుబట్టిన కాంగ్రెస్ నాయకులు



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఇల్లందులపాడు చెరువు అలుగుపై నిర్మించిన ఇనుప వంతెన నిర్మాణంలో జరిగిన అవినీతి మిస్టరీ ఇంకా వీడలేదు. గత పురపాలక చైర్మన్ ఆధ్వర్యంలో సింగరేణి జనరల్ మేనేజర్ ఈ బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన ఇనుప సామగ్రిని సరఫరా చేశారు. అప్పుడున్న మహిళ కౌన్సిలర్ వాటిని మాయం చేసి సొమ్ము చేసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇల్లందులపాడు ప్రజలు ఎవరైనా మృతి చెందితే స్మశాన వాటికకు వెళ్లి దహన సంస్కారాలు నిర్వహించుకునేందుకు ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు సింగరేణి సంస్థ వారు బ్రిడ్జికి కావలసిన ఇరవ సామాగ్రి ఇవ్వగా మున్సిపాలిటీ నుండి కూడా కొత్త సహాయం లభించిందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశాన వాటిక నిర్మాణ పనుల్లో అవినీతి జరిగి ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో తేల్చాలని కాంగ్రెస్ నాయకులు పట్టుబడుతున్నారు. సింగరేణి సంస్థ వారు ఇచ్చిన ఇనుప పైపులు, రాడ్లు, తదితర వస్తు సామాగ్రిపై విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బ్రిడ్జి విషయంలో ఇంత జరుగుతున్నప్పటికీ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రజల ఇబ్బందులను గుర్తించి నిర్మాణ పనులను పూర్తి పూర్తి చేయించి బ్రిడ్జిని అందుబాటులోకి తెచ్చారు. ఏది ఏమైనప్పటికీ బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తేజావత్ శంభు, కో కన్వీనర్ గోపి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, టీచర్ సెల్ కన్వీనర్ వాంకుడోత్ హథిరాం నాయక్, సీనియర్ నాయకులు ధరావత్ ద్రోసింగ్, మండల కన్వీనర్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్, నాగేందర్ నాయక్, జమాల్,



అప్పారావు, నవీన్ కుమార్, ప్రసాద్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూఅఖిలపక్ష పార్టీలు ర్యాలీ



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** పాలస్తీనాలో చిన్నారులు, మహిళలపై కనికరం లేకుండా వేలాది పౌరులను హతమారుస్తున్న ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ మణుగూరులో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ర్యాలీ నిర్వహించాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇజ్రాయిల్ దాడులు మానవ హక్కుల ఉల్లంఘన మాత్రమే కాకుండా హింసకు పరాకాష్ట అని విమర్శించారు. ఈ దాడుల వల్ల గాజాలో నీరు, విద్యుత్, ఆహారం వంటి ప్రాథమిక అవసరాల కొరత ఏర్పడిందని, ఆసుపత్రులు, పాఠశాలలు కూడా ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సుమారు 60 వేల మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని, అందులో ఎక్కువగా మహిళలు, చిన్నారులే ఉన్నారని తెలిపారు. గాజాలో 20 లక్షల మంది ప్రజలు దుర్భర జీవనం గడుపుతున్నారని, ఆహారం సరఫరాపై కూడా ఇజ్రాయిల్ క్రూర ఆంక్షలు విధిస్తోందని, దాడులతోనే కాకుండా, ఆకలితోనూ ప్రాణాలు పోతున్నాయన్నారు. ఇజ్రాయిల్ అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతున్నామని అఖిలపక్ష నాయకులు తెలిపారు.

# వర్షం వచ్చి ఆగిపోయింది.. నేటికీ తప్పని తిప్పలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని తూర్పు గూడెం నుండి స్టేషన్ బేతంపూడి వెళ్లే రహదారి పైన పొంగి పొర్లుతున్న వరద వర్షపు నీరు.వర్షము వచ్చి ఆగిపోయింది అయిన నేటికీ తప్పని తిప్పలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఏటా గ్రామాల ప్రజలు వర్షం పడితే బిక్కు బిక్కుమంటూ కాలం గడపాల్సి వస్తోంది. సరైన రోడ్డు మార్గం లేక.. వాగులపై వంతెనలు లేక బాహ్య ప్రపంచానికి దూరమవుతున్నారు.ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని, ఉద్యోగస్తులు స్కూల్ పిల్లలు వంతెన లేక ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులువాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

### బ్రిడ్జీలు లేక ఇబ్బందులు..

ఎన్నో ఏళ్ల నుంచి వాగులపై బ్రిడ్జీలు నిర్మించకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగులు దాటాల్సి వస్తోంది. తూర్పుగూడెం, స్టేషన్ బేతంపూడి, సుజాతనగర్ ఆయా గ్రామాల సమీపంలోని వాగులు దాటలేకపోతున్నారు. వరదొస్తే చాలు గ్రామాలతో బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోతున్నాయి.వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.


# గోదావరి వరద ముంపు ప్రాంతాలలో అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ పర్యటన



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని నెల్లిపాక పంచాయితీలో అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ గురువారం గోదావరి వరదల ప్రాంతాల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎగువున కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి కి భారీగా వరదనీరు వస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, వరదనీరు పెరుగుతున్న క్రమంలో ప్రజలు వారి పశువులను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద ఉధృతి పెరిగే క్రమంలో ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ఆర్ ఐ లావణ్య, నెల్లిపాక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రంలో వసతులు కల్పించాలి

### మార్కెటింగ్ శాఖ అడిషనల్ కార్యదర్శి కి ఎమ్మెల్యే కోరం వినతిపత్రం



**ఇల్లందుఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–** ఇల్లందు మండల పరిధిలోని టేకులపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన వసతులు లేక రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వసతులకు సంబంధించిన నిర్మాణాలను చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రటరీ జి లక్ష్మికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య వినతి పత్రం సమర్పించారు. ఇటీవల ఇల్లందు, టేకులపల్లి వ్యవసాయ మార్కెట్ లను సందర్శించి అక్కడ ఇబ్బందులను గుర్తించారు. ఈ వ్యవసాయ సీజన్ లో రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలన్న దృష్టితో హైదరాబాద్ బి ఆర్ కె భవనకు వెళ్లి మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రటరీ జి. లక్ష్మిని కలిసి ఇక్కడ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. టేకులపల్లి కొనుగోలు కేంద్రంలో నూతన వసతుల కల్పనకు సంబంధించి నిర్మాణాలను చేసుకొనుటకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కోయగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## చేతన మీసేవ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) - ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఏ.వి. రావుకు చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పండిట్ ఏ.వి. రావు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న రంజిత్ నాయక్, అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకుడు బొల్లినేని ధర్మారావుల చేతుల మీదుగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లాసిక్ షరీఫ్, ధర్మారావు మాట్లాడుతూ హిందీ పండిట్ ఏ.వి. రావు గతంలో పట్టణంలో ఉచితంగా హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, సిబ్బంది విజయ్, ప్రేమ్ పాల్గొన్నారు.

## రాజుపేట గ్రామ పటేల్ కాకా శాంతమ్మకు సిపిఎం నివాళి



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం పట్టణం శివారు ప్రాంతంలో ఉన్న రాజుపేట కాలనీ (ఒకప్పుడు రాజుపేట గ్రామం ) నివాసముంటున్న గ్రామ పటేల్ కాకా శాంతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూన్న రాజపేట కాలనీకి చెందిన పటేల్ కాక శాంతమ్మ సిపిఎం భద్రాచలం పట్టణ నాయకు రాలుగా పని చేశారు. ఆమె మృతి చెందిందంతో సిపిఎం పార్టీ నాయకులు ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి, భద్రాచలం పట్టణ కార్యదర్శిగడ్డం స్వామి మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా రాజుపేట గ్రామ పెద్దమనిషిగా, పటేల్ గా, ఉన్న శాంతమ్మ నిజాయితీగా ఎవరికి ఏ సమస్య వచ్చినా నేనున్నానని వారికి ధైర్యపరిచి ఆ సమస్య పరిష్కారాన్ని కృషి చేసిందన్నారు. సిపిఎం పార్టీ అభిమానిగా తన తుది శ్వాస వరకు పార్టీలో పని చేసి మంచి పేరు తెచ్చుకుందని వారు పేర్కొన్నారు. శాంతమ్మ కుమార్తె కాకా రమణ నేడు సిపిఎం రాజుపేట శాఖ కార్యదర్శిగా పనిచేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ప్రసాద్ రావు, ఎం. భాస్కర్, పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, డి కనక శ్రీ, పార్టీ సభ్యులు మంగమ్మ, బేబీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు ,కొత్తగూడెం జాతీయ రహదారి రోడ్డుకుమరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారిని బాగు చేయాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి. వెంకటేశ్వర్లు ,ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ లు ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రమైన బోడు సెంటర్ లో నేషనల్ హైవే పై, ప్రమాద భరితంగా ఉన్న రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని, డిమాండ్ చేస్తు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ నేషనల్ హైవేగా చెప్పబడుతున్న, ఈ రహదారి అధ్వానంగా తయారైందని, నిత్యం ప్రభుత్వ అధికారులు రాకపోకలు కొనసాగిస్తున్న ,ఈ ప్రమాద భరితమైన రహదారి మరమ్మతులు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులకు ,సంవత్సరానికి కోట్లాది రూపాయలు ప్రకటిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ, రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో ,నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నార న్నారు. వారం రోజులలో మరమ్మత్తు పనులు ప్రారంభించక పోతే ,రాకపోకలు నిలిపివేసి ఆందోళన చేపడతామని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు రామచంద్ ,ఎట్టి నరసింహారావు, భానోతు వెంకటరామ్ ,బోడ మంగి లాల్ ,ఐఎఫ్టియు నాయకులు బోడా మంచ ,గుగులోతు సాగర్, పి వై ఎల్ నాయకులు తోటకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా ఏజెన్సీ గ్రామాలు

### పట్టించుకోని పాలక ప్రభుత్వాలు

### రోగాల బారిన పడుతున్న ఏజెన్సీ ప్రజలు



గుండాల,సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఆ పార్టీ నాయకులు మండల అధికారి ఎంపీడీవోకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని తీసుకున్న ఎంపీడీవో ప్రభుత్వానికి ఈ విషయాలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పందా డివిజన్ కార్యదర్శి ఈసంశంకర్ ,పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండవ సంవత్సరము దగ్గర పడుతున్న నేటికీ గ్రామపంచాయతీలకు, మున్సిపల్ కార్యాలయాలకు నిధులు అందజేయక గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అపరిశుభ్రంగా మారిపోతున్నాయని కనీసం బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్, మురికి కాలువల శుభ్రం చేయుటకు కూడా నిధులు లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో అధికారులు ఉన్నారన్నారు. దోమల నివారణ చేపట్టలేని పరిస్థితిల్లో దోమలు విపరీతంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగాయని దానితో పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు, గ్రామపంచాయతీ నిధులతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి నెల రెండవ తారీఖున చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాల్లో మురికి కాలువల శుభ్రం చేసి , బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, వీధి దీపాలు పెట్టించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు పూనెం లక్ష్మయ్య, కోడూరి జగన్, ఈసం సింగన్న,పూకె బాబు, పూనెం ప్రభాకర్, ఎట్టి సురేష్, వజ్జ ధర్మరాజు, పూనెం పాపయ్య, పూనెం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధన కోసం చలో హైదరాబాద్

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్) - ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధన కోసం చలో హైదరాబాద్ పిలుపుని జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఓ ప్రకటనలో అన్నారు. మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పిసి) ఆధ్వర్యంలో మూడంచల పోరాట కార్యక్రమాలలో చివరిదైనా మహాధర్నా కార్యక్రమాన్ని ఈనెల 23న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. అమలు గాని ప్రభుత్వ హామీలు పోరు బాటలో ఉపాధ్యాయులు పాలకులు మారిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో పెద్ద మార్పు ఏమి లేదు. ఉపాధ్యాయులకు విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పైగా కొత్త సమస్యలు ప్రారంభమవుతున్నాయి. విద్యారంగంలోని పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు చర్చలు జరిపి ప్రాతినిధ్యంచేసిన ఫలితం లేనందున అనివార్య పరిస్థితులలో ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టవలసిన సమయం ఆసన్నమైందన్నారు. అధికారం రాగానే మెరుగైన పిట్ మెంట్ తో పిఆర్ సి ఇస్తామని, పెండింగ్ లోని కరువు భత్యం (డి.ఏ ) బకాయిలను వెంటనే చెల్లిస్తామని, మెరుగైన సౌకర్యాలతో హెల్త్ కార్డు రూపొందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఊక తప్పుడు ఉపన్యాసాలతో కాలం వెల్ల బుచ్చుతున్నారు ఆ సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చపోగా దాని ప్రస్తావనే తేవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలనువెంటనే పరిష్కరించాలని, లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతంచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ భోజ్యా, ఈసం ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు

### తేదీలను ప్రకటించిన మండల విద్యా శాఖ అధికారి జూంకిలాల్

### అన్నపురెడ్డిపల్లి కేజీబీవీ పిఈటి మృతికి సంతాపం తెలిపిన ఉపాధ్యాయులు





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,పిడిలతో గురువారం సమావేశమైయ్యారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా మండల స్థాయి ఆటల పోటీల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 25,26 తేదీల్లో మండల స్థాయి క్రీడల నిర్వహణపై పలు సూచనలు చేసారు. మండల కేంద్రం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించ బతాయని తెలిపారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి కేజీబీవీ పాఠశాలలో పిఈటి గా విధులు నిర్వహిస్తున్న లకావత్ చంద్రమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో మండల విద్యాశాఖ సంతాపం ప్రకటిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి సంజీవరావు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మి నరసయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మజ, పిఈడి లు సిహెచ్ యుగంధర్, డి సురేఖ,బి అరుణ,ఆర్ కనకమ్మ,పి నాగమణి, వై త్రివేణి, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు మిరపనారుపై గడ్డి మందు పిచికారి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని దాసుతండా గ్రామానికి చెందిన రైతు బానోత్ శంకర్ కు చెందిన మిరపనారుపై గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారీ చేసినట్టు రైతు తెలిపారు. రెండు ఎకరాల సరిపడా మిర్చి 20 ప్యాకెట్ తీసుకొచ్చి నారు చల్లిని, ఆ నారు మొత్తం కాలిపోయిందనీ తెలిపారు. కష్ట సాధింపుతో ఇలా చేసి ఉంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు కడుపుపై కొట్టడం మంచిది కాదని గ్రామస్తులు తెలిపారు. నిందితులను గుర్తించి న్యాయం చేయాలని బానోత్ శంకర్ వేడుకుంటున్నారు.

# ఆపరేషన్ కగార్ హత్యాకాండను నిలిపివేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేస్తున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండనునిలిపివేయాలని పలు సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. ఆదివాసిహక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలోఈ నెల 24న హన్మకొండ అంబేద్కర్ భవన్లో జరిగే బహిరంగ సభను ప్రజలు విజయవంతం చేయాలని టేకులపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతిని సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా, న్యూ డెమోక్రసీ మండల నాయకులు కల్తి వెంకటేశ్వర్లు ,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కల్తి వీరభద్రం, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా నాయకులు ఎట్టి ప్రశాంత్ మాట్లాడుతూ మధ్యభారత దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడంకోసం, దండకారణ్యంలోని ఆదివాసీలను ,ఆదివాసీల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులను, ఆపరేషన్ కగార్ పేరిట ,అంతమొందించాలని , పాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, ప్రతి మనిషి జీవించే హక్కు ఉందని,కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజల జీవించే హక్కును, కాలరాస్తుందని, ఆదివాసీల రక్షణకోసం రూపొందించిన, చట్టాలను తుంగలో తొక్కుతూ, ఆపరేషన్ కగార్ పేరిట, మారణకాండ ను కొనసాగిస్తుందని,ఆదివాసీలమీద హత్యాకాండా కొనసాగిస్తున్న, ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలపేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, మేధావులు, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు బానోతు లక్ష్మి , చింత అజయ్, కుంజ భద్రం, గణేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గరిబ్ పేట పంచాయతీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

### ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి ప్రభావిత ప్రాంతమైన సుజాతనగర్ గరిబ్ పేట పంచాయతీలో ప్రజలకు మౌలిక వసతులులేక ఇబ్బందులు పడుతున్న దృశ్యా సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామానికి వసతులు కల్పించాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో జిఎంకు గురువారం వినతిపత్రం అందజేసారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ విద్యుత సరఫరా లేకపోడంతో ప్రజలు రాత్రివేళల్లో చీకటిలో కాలం వెళ్లబుచ్చుతున్నారని, విద్యార్థులు సైతం నేటికి దీపాల కింద విద్యను అభ్యసిస్తున్నారన్నారన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం లేక మురుగునీరు వీధులలోని రొడ్లపై చేరి వీధులన్నీ దుర్గంధం వెదజల్లుతుందని, గ్రామస్తులు ఇంటినుండి బయటికి వెళ్లాలన్న మురుగు వాసనతొ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో మురుగునీరు వీధుల్లోనిల్వ ఉండడంతో దోమల బెడద అధికంగా ఉందని, విష జ్వరాలు ప్రబులుతున్నాయని రాత్రివేళలో విష కీటకాలు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. తాగునిటి సౌకర్యం లేక ప్రజలు నీటి ఎద్దడితో అల్లాడుతున్నారని కావున అధికారులు పైన తెలిపిన విషయాన్ని పరిగణలోకి తీసుకోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన గరీబుపేట గ్రామానికి సిఎస్ఆర్ నిధులతో విద్యుత్ స్థంభాల ఏర్పాటు, రోడ్లు డ్రైన్ల నిర్మాణం, తాగునిటి అవసరాల కోసం పవర్ బోర్లను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గరీబుపేట ఎండ్. కరీం పాషా, కసనబోయిన లక్ష్మణ్,బీరెల్లి భద్రం, కసనబోయిన రామ్మూర్తి,బైకాని ఉపేందర్ కలకుంట్ల వెంకటేష్, తది తరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్ట్ ఉపయోగపడాలి

### సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టిన జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



కొత్తగూడెం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం జరగాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మేడ్చల్ జిల్లాలోని గాజులరామారంలో జరుగుతున్న సిపిఐ నాలుగవ మహాసభ రెండో రోజైన గురువారం సభా వేదిక నుంచి సీతారామ ప్రాజెక్టుపై ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ జిల్లా నీటి వనరు మల్లింపులో ఇక్కడి రైతాంగానికి అన్యాయానికి గురిచేయడం సరికాదని, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సీతారామప్రాజెక్టు నీటిని మళ్లించి జిల్లాలను శస్యశ్యామలం చేయాలని, ఈ తీర్మానాన్ని రాష్ట్ర మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం ద్వారా జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతూ ఆయన తీర్మానం ప్రవేశపెట్టారు.

# గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలంలో గోదావరి పరివాహక ప్రాంతం, రామాలయం టెంపుల్ వద్ద కరకట్ట, స్లూయిస్, కునవరం రోడ్లో నూతన కరకట్ట పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పర్యటించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గోదావరి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

### తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) : సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 33 జిల్లాల్లో సి.పి.ఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ గురువారం భద్రాద్రి,ఖమ్మం జిల్లాల్లో పర్యటించి ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చి రెడ్డి, మధు, కాశయ్య,కోట రవి కుమార్, అశోక్ కుమార్ తూమాటి శ్రీనివాస్, గన్య నాయక్, సంధ్యారాణి, రాజారావు,గంటా ప్రతాప్,బద్రు నాయక్, రాజులు,ధన్ సింగ్, అంకుష్ షావలి,దర్శన్ ఉపేందర్, రాజేశ్వర్, మోహనరావు, లక్ష్మణ్, కాక శ్రీను, శ్రీనులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ పోస్టు మాస్టర్ మృతి





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలో నికొత్త తండా గ్రామ పంచాయతీ పరిధిలోగల మాలపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి జానకిరామ్ (45)రాంపురం పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్నారు, విధులు నిర్వహించుకొని ,ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో, ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కింద పడడంతో, తలకు తీవ్ర గాయాలై ఆసుపత్రికి తీసుకెళ్ళే మార్గం మధ్యలో మృతి చెందినట్లు గురువారము కుటుంబీకులు తెలిపారు. భౌతికాన్ని సందర్శించి పలువురు నివాళులర్పించి ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు .కోరం సురేందర్,బేతంపూడి పిఏసిఎస్. చైర్మన్ లక్కినేని సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని శ్యామ్,ముచ్చా సుధాకర్, మురళీ,లక్ష్మయ్య,బానోత్ రవి,జింకల రాజు,నరసయ్య, జానకిరాములు, సర్వయ్య, జివి. రాజు, గురుప్రసాద్, నాని, హనుమంతు, జోగ గోవర్ధన్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను విజయవంతం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఉద్యోగ ఉపాధ్యాయ పట్ల పెనుభూతంగా తయారైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టిఆర్టియుటిఎస్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరుగు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ పిలుపునిచ్చారు. అనంతరం ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ సులానగర్ హెచ్ఎం జి దేవదాస్, రేగులపల్లి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, మండల నాయకులు రమణ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మురళీధర్, వెంకట్ రెడ్డి, దీప, సుజాత, స్వరూప, కృష్ణకుమారి, బాలు, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు సివికె రావు

**సివికె రావు కు నివాళు లర్పించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**చర్ల,సూర్య (మేజర్ న్యూస్)** సివి కె రావు 3వ వర్ధంతి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సివికె రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భౌతికంగా సివికె రావు మన మధ్య లేకపోయిన ఆయన గురించి మాట్లాడుతున్నారంటే అది ఆయన ప్రజల కోసం చేసిన మంచి వల్ల వచ్చిన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ఎక్కువ రేటుకు అమ్మితే కఠిన చర్యలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఎరువుల దుకాణాలలో యూరియా మందు కట్టలు ఎక్కువ రేటుకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లందు ఏడిఏ. జి. చందులాల్ దుకాణాల యజమానులకు గురువారం తెలిపారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఎరువుల షాపులను ఇల్లందు ఎడిఎజి. లాల్ చంద్ , మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్నపూర్ణ లు తనిఖీ చేసారు. ఎరువుల డీలర్లకు సమావేశం నిర్వహించి, యూరియా బ్యాక్ చేసి ,ఎక్కువ రేటుకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుండి ప్రైవేట్ డీలర్లకు యూరియా వస్తే , వ్యవసాయ అధికారులు కూపన్లు జారి చేసి విక్రంచడం జరుగుతుందన్నారు. డీలర్లు అందరికీ యూరియా రాగానే సంబంధిత వ్యవసాయ అదికారి తెలియజేయాలని సూచించారు. డీలర్లు నానో యూరియాపై అవగాహన కల్పించాలని తెలిపారు.

# వయోవృద్ధులకు చట్టాలు అండగా ఉన్నాయి

**జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి**




**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్) –** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక గోవింద్ సెంటర్‌లోని పెన్షన్ భవన్‌లో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోన్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి హాజరై మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి కొడుకులు, కూతుర్లు, సంరక్షణ అందించకపోవడం వలన వయో వృద్ధులైన తల్లిదండ్రులు నిరాధారణకు గురవుతున్నారన్నారు. ఆస్తులు పంచుకుంటున్నారే గాని వారికి ప్రేమను, సంరక్షణను అందించలేకపోతున్నారని నిరాధారణకు గురైన వయోవృద్ధులు చట్టాలు రూపొందించబడ్డాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ , సబ్ కలెక్టర్ అర్జీ పెట్టుకున్నట్లయితే ఎంక్వైరీ నిర్వహించి అట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని, అంతేకాకుండా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని మండల న్యాయ సేవ అధికార సంస్థను గాని, ఆశ్రయించినట్లయితే ఎటువంటి రుసుం లేకుండా అన్యాయ సమహాయం పొందవచ్చని తెలిపారు. సెక్షన్ 144 భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ ద్వారా మనోవర్తి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దాసరి స్వామి దాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులను కలిసిన సింగరేణి ఉద్యోగుల కమిటీ సభ్యులు





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాద్ ప్రజా భవన్ లో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు. దారావత్ పంతుల, జనరల్ సెక్రెటరీ భూక్యా నాగేశ్వర రావు ఆధ్వర్యంలో దనసరి. సీతక్క ,పంచాయతీరాజ్ రూరల్ గవర్నమెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్ వారిని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సుప్రజా భవన్ ఆఫీసు లో మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల10జరిగిన కేంద్ర కమిటీ ఎన్నికల్లో ఎన్నుకోబడినటువంటి, నూతన కమిటీ సభ్యుల పేర్లు అలాగే ,ఎన్నికల ప్రక్రియను కూడా వారికి వివరించడం జరిగిందన్నారు. సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం, మినిస్టర్ సీతక్క నుగౌరవ అధ్యక్షులుగా ఉండాలని సెంట్రల్ కమిటీ సభ్యులు కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణిలో గిరిజన ఉద్యోగస్తుల సమస్యలు ఇంకా కొన్ని పెండింగ్లో ఉన్నాయని, అధికారుల ప్రమోషన్లలో క్లస్టర్ , ఇంటర్ క్లస్టర్ ప్రమోషన్లలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ లో ,కూడా ప్రమోషన్ పాలసీకి సంబంధించిన విషయాలు కొన్ని పెండింగ్లో ఉన్నాయని తెలియజేశారు .ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని సెంట్రల్ కమిటీ సభ్యులు వారిని కోరడం జరిగిందన్నారు.సీతక్క మాట్లాడుతూ, ముందుగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఉండటానికి సానుకూలంగా స్పందిస్తూ గిరిజన ఉద్యోగస్తుల సమస్యలు ఇంకా ఏమైనా ఉంటే, డాక్యుమెంటరీ రూపంలో తమ దృష్టికి తీసుకొస్తే, అన్ని సమస్యలను పరిష్కరించడానికి ,ఒక మీటింగ్ ఏర్పాటు చేయిస్తామని ,అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా గిరిజనులకు అండగా ఉంటుందని వారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ లైజాన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.తిరుమల్ రావు, జీఎం సివిల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..





**వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..**

**ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) –** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమలు కానీ పంచాయతీ కార్మికుల హామీలు

**మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**

**వేతనాలు నెలవారి సక్రమంగా చెల్లించాలి**

**సిఐటియు డిమాండ్**



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నేటికీ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని హామీల అమలుకై పంచాయతీ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గుమ్మడవెల్లి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన గద్దల శ్రీనివాసరావు మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలు క్రమం తప్పకుండా బ్యాంకు ద్వారా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సీ అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ ,రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా గుమ్మడవెల్లి కృష్ణ, అధ్యక్షులుగా గాంధర్ల ధనంజయ్, ప్రధాన కార్యదర్శిగా చర్ప సాంబశివరావు ట్రెజరర్ గా ఉప్పలి సాంబశివరావు లతోపాటు పదిమంది ని కమిటీ సభ్యులుగా కంగాల సురేష్, వట్టకొండ శ్రీను, కొమరం ప్రశాంత్, మెంతిని శంకర్, కల్లూరి రమేష్ నిట్టా ప్రసంగిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కొమరం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.